## వన మహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటేందుకు శాఖల వారీగా లక్ష్యాలు నిర్దేశించుకోవాలి






గురువారం 23 ఏప్రిల్ 2026 పేజీలు : 8

# రేర్ ఎర్త్ ఖనిజాల అన్వేషణ వేగవంతం చేయాలి




భారతదేశంలో రేర్ ఎర్త్ ఖనిజాల గుర్తింపు, అన్వేషణ, సమర్థ వినియోగం అత్యవసరమని కార్మిక, ఉపాధి, గనుల మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. అంతర్జాతీయ పరిస్థితుల్లో మిడిల్ ఈస్ట్ ప్రాంతంలో కొనసాగుతున్న యుద్ధ ప్రభావం, హోర్ముజ్ సముద్ర మార్గం వంటి కీలక మార్గాలపై అనిశ్చితి పెరగడంతో భారత్ ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. హైదరాబాద్‌లో ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన "రేర్ ఎర్త్ ఖనిజాలు -- ఎలక్ట్రిక్ వాహనాలు" జాతీయ సదస్సులో ఆయన ప్రసంగించారు. ప్రపంచ వ్యాప్తంగా వేగంగా మారుతున్న సాంకేతిక రంగంలో రేర్ ఎర్త్ ఖనిజాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ఈ విషయంలో భారత్ ఇంకా తగిన స్థాయిలో పరిశోధనలు చేయడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. భారత్ హోర్ముజ్ మార్గం ద్వారా సుమారు 50 శాతం చమురు, 80 శాతం ఎల్‌పీజీ దిగుమతి చేసుకుంటోందని అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధరలు పెరుగుతున్న నేపథ్యంలో దేశ ఆర్థిక వ్యవస్థపై భారం పెరుగుతుందని తెలిపారు.

## పర్యాటక రంగంలో సరికొత్త ప్రయోగం' రివర్స్ టూరిజం



'ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్' కు జెండా ఊపి ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

ఆదివాసీలతో కలిసి బస్సులో ప్రయాణించిన మంత్రి జూపల్లి

హైదరాబాద్ పయనమైన 250 మంది అడవి బిడ్డలు

## విద్యార్థులు మంచి శాస్త్ర వేత్తలుగా ఎదగాలి



విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలనీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళ వారం ఆదిలాబాద్ గ్రామీణ మండలంలోని బంగారిగూడ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో యుఎస్ పి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సామాజిక బాధ్యత సిఎస్ఆర్ నిధులతో, తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం, నవార్స్ ఎడ్యుటెక్ సహ కారంతో ఏర్పాటు చేసిన అ త్యాధునిక 'ఖగోళ, అంతరిక్ష ప్రయోగశాలను

## పాఠశాల అభివృద్ధి సమీక్ష సమావేశం



**నేరడిగొండ, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):**మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల పురోగతి మరియు అభివృద్ధిపై గ్రామస్తులు, ప్రజాప్రతినిధులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక కార్యకర్త సాబ్లే సంతోష్ సింగ్ పాల్గొని పాఠశాల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు.పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన, విద్యా ప్రమాణాల మెరుగుదలపై సభ్యులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు, కమిటీ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని సంతోష్ సింగ్ కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పాఠశాల కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంతోష్ సింగ్ మాట్లాడుతూ.. విద్యా సంస్థల అభివృద్ధిలో సమాజ భాగస్వామ్యం కీలకమని, సరస్వతి శిశు మందిర్ వంటి విలువల కలిగిన పాఠశాలను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.

## వన మహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటేందుకు శాఖల వారీగా లక్ష్యాలు నిర్దేశించుకోవాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 22 ,( ప్రజాజ్యోతి)** మన మహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటేందుకు గాను ఇప్పటి నుంచే సంబంధిత శాఖల అధికారులందరూ తగు లక్ష్యాలను నిర్దేశించుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రాబోవు రోజుల్లో వనమహోత్సవం కార్యక్రమం కింద మొక్కలు నాటేందుకు ముందస్తు ప్రణాళికలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా అటవీ, పంచాయతీ, గ్రామీణ అభివృద్ధి, ఎక్సైజ్, మున్సిపల్, తదితర శాఖల ఆధ్వర్యంలో రాబోవు రోజుల్లో నాటే మొక్కలకు సంబంధించి ప్రణాళికలు ఇప్పటినుంచి సిద్ధం చేసుకోవాలన్నారు. గతంలో ఆయా శాఖల ఆధ్వర్యంలో నాటిన మొక్కల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి శాఖ ఆధ్వర్యంలో వీలైనన్ని ఎక్కువ మొక్కలు నాటాలన్నారు. మొక్కల పెంపకానికి సంబంధించి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఓ శ్రీనివాస్, ఎక్సైజ్ అధికారి ఎం.ఎ. రజాక్, డిఈఓ భోజన్న, జెడ్పి సీఈవో భాగ్యలక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో విత్తనాల పంపిణీ



**నేరడిగొండ, ఏప్రిల్ 22 ప్రజాజ్యోతి :**మండలంలోని తేజపూర్ గ్రామంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు బుధవారం కూరగాయల విత్తనాలను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ సింగరి వసుంధర నవీన్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 70 మంది రైతులకు వివిధ రకాల కూరగాయ విత్తనాలను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలోని రైతులు వాణిజ్య పంటలతో పాటు కూరగాయల సాగును ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. కూరగాయల సాగు చేపట్టేందుకు ఆసక్తి చూపే రైతులకు 100 శాతం సబ్సిడీపై విత్తనాలను అందజేస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ( ఏఈఓ ) కొట్టూరి శ్యామ్ ఉద్యానవన విస్తరణ అధికారి ( హెచ్ ఈ ఓ ) భూమయ్య మరియు గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

**.ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ సుభాష్**



**బజార్హత్నూర్, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)**అదిలాబాద్ జిల్లా బజారత్నూర్ మండలంలోని బోసర గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ సుభాష్ మాట్లాడుతూ.. దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుభాష్తో పాటు గజనంద్ (మాజీ ఎంపీటీసీ),గడేకర్ పరశురాం,జి. మధుకర్,జి. విట్టల్,జి. ప్రభాస్, శ్రీరామ్, భీమ్ రావు ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. బాబాసాహెబ్ స్మరణలో యువత, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు జై భీమ్ నినాదాలతో నివాళులు అర్పించారు.

## జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులకు ప్రెస్ క్లబ్ సన్మానం



**ఖానాపూర్ ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులుగా ఖానాపూర్ కు చెందిన సీనియర్ పాత్రికేయులు లోక్ జాగరణ ఎడిటర్ అల్వాల హనుమంతు ఎలక్ట్రానిక్ మీడియా సీనియర్ రిపోర్టర్ సిరిపురం నాగరాజులు ఎంపికైన సందర్భంగా ఖానాపూర్ సీనియర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యం లో బుధవారం ఘనంగా సన్మానించారు ఈ ప్రాంత వాసులకు ఇద్దరికీ అక్రిడేషన్ కమిటీలో చోటుదక్కడం అభినందనీయమని ప్రెస్ క్లబ్ పేర్కొంది ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పడాల లక్ష్మీనారాయణ కోమటి పల్లి వేణుగోపాల్ గౌరవ అధ్యక్షులు రాచమల్ల రాజశేఖర్ సమన్వయకర్త మంత్రరాజ్యం దేవేందర్ తురబుద్దిన్ అమంద శంకర్ ఫణీంద్ర ఉపేంద్ర మణికంఠ సాయి కారగల రుత్విక్ తదితరులు పాల్గొని కమిటీ సభ్యులను శాలవతో సత్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్రిడేషన్ కమిటీ ద్వారా జిల్లా కలెక్టర్ పాసులతోపాటు ఉచితబస్సు సౌకర్యాలు కలిగించే జిల్లా రాష్ట్ర స్థాయి పాసులకు పాత్రికేయ ఎంపిక లో పారదర్శకంగా వ్యవహరించి పాసులు అందేలా చూస్తామని అక్రిడేషన్ కమిటీ సభ్యులు అల్వాల హనుమంతు సిరిపురం నాగరాజులు హామీ ఇచ్చారు

## టిల్ ఫ్లవర్ స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



**ఖానాపూర్ ఏప్రిల్ 22( ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్లో బుధవారం ఘనంగా అన్యువల్ డే కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు ప్రోగ్రెస్ రిపోర్టు అందజేశారు విద్యార్థులకు చివరి సెలవు రోజులయినందున విద్యార్థుల ప్రతిభ పాటవాలను వెలికి తీసేందుకు సంస్కృత కార్యక్రమాల నిర్వహించారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పడాల ప్రభాకర్ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## సదర్మాట్ కాలువకు మే 10 వరకు సాగునీరు నీళ్లు ఇవ్వాలి



**ఖానాపూర్, ఏప్రిల్ 22 ( ప్రజా జ్యోతి ) :** సదర్ మాట్ ఆయ కట్టు రైతాంగానికి ఖానాపూర్ మండలంలోని సాగునీటి కాలువకు మే 10 తేదీ వరకు సాగునీటిని ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. యేసంగి పంట కు ఆలస్యంగా నీటిని ఇచ్చారని, దీనితో రైతులు పంట వేసుకోవటం ఆలస్యమైందని రైతు గాడ్పు రవి కుమార్ తెలిపారు. ఈ నెల 25 న కాలువ సాగునీటిని నిలిపి వేస్తామని అధికారులు పేర్కొన్నారని . ఇలా చేస్తే ప్రస్తుతం చివరి దశలో ఉన్న పంటలు ఎండి పోతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట చేతికి రాకపోతే, ఆరుగలం శ్రమ బూడిద పాలు అవుతుందని, అప్పులు మిగులుతాయని వాపోతున్నారు. ఎమ్మెల్యే, బొజ్జు పటేల్ అధికారులు రైతులకు మే 10 వరకు నీరందించి ఆదుకోవాలని కోరారు.

# భీంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**గుబిడి రోడ్డు నిర్మాణానికి రూ. 9 కోట్లు మంజూరు**

**గుబిడి గ్రామ పంచాయతీ భవనన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

**గుబిడి గ్రామంలో సొంత డబ్బులతో బోరు వెయిస్తా**

**పాఠశాల విద్యార్థుల కోరిక మేరకు అవసరం ఉన్న 20 టేబుళ్లను సొంత డబ్బులతో అందజేస్తా**

**అదిలాబాద్ టౌన్, ఏప్రిల్ 22 ( ప్రజా జ్యోతి )** బోథ్ బి ఆర్ఎస్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ భీంపూర్ మండలంలో బుధవారం విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా మిట్ట మధ్యాహ్నం మండుటెండని సైతం లెక్కచేయకుండా మారుమూల ప్రాంతం గుబిడిలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ రావడం వల్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ... ఈరోజు వెనుకబడిన భీంపూర్ మండలంలో పర్యటించడం ఎన్నో సమస్యలను తెలుసుకోవడం కొత్త అనుభవాన్ని కలిగించిందని, విన్న ప్రతీ సమస్యకు ఈరోజు నుంచే పరిష్కారలకు కృషి చేస్తానన్నారు. గ్రామంలో నీటి సమస్యకు సొంత డబ్బులతో బోరు వెయిస్తానని, మరియు పిల్లలు చదువుకోవడానికి అవసరం ఉన్న 20 టేబుల్లను సైతం సొంత డబ్బులతో అందిస్తానని తెలిపారు. గుబిడి గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణం కొరకు రూ. 9 కోట్లు మంజూరు చేయించడం జరిగిందన్నారు. మారుమూల ప్రాంతంలో గుట్టపైన గల గుబిడి గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేద్దామని అన్నారు. గ్రామంలో



రోడ్లు, డ్రైనేజీలు, బోర్లు మరియు స్థానిక సమస్యలు పరిష్కారం చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో గుబిడి సర్పంచ్ మేకల లక్ష్మి -కిష్టన్న, మాజీ జడ్పిటిసి కుమర సుధాకర్ బిఆర్ఎస్ నాయకులు కేమ శ్రీకాంత్, మేకల నాగయ్య, గుర్ల నరేందర్, మాజీ సర్పంచ్ ఎల్పుల ప్రతాప్, మడావి లింబాజీ,కపిల్, యువ నాయకులుమేకల ప్రవీణ్, పోచన్న, కుంట అశోక్, గడ్డం భూమారెడ్డి, బోలిపెల్లి శ్రీనివాస్ సురేష్, అంగ వెంకటి, ఎల్పుల నవీన్, బిఆర్ఎస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆదివాసీల ప్రగతి దిశగా వినూత్న అడుగు

**పర్యాటక ఎక్స్‌పోజర్ ప్రోగ్రా మ్' ను ప్రారంభించిన మంత్రి జూపల్లి**

**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 22, (ప్రజా జ్యోతి)** ఆదివాసీ గూడాల ప్రజల్లో చై తన్యం నింపడం, వారిని ఆధు నిక సమాజంతో మమేకం చే యడం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం వినూత్న కార్యక్ర మానికి శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలం గోండు గూడలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ప ర్యాటక, సాంస్కృతిక, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు 'ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్'ను జెండా ఊపి ప్రారంభించారు.ముందుగా నాగోబగూడలో మంత్రికి ఆదివాసీ నాయకులు, స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి, ఎమ్మె ల్యే తదితరులు కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గిరిజన సంక్షేమ శాఖ, పర్యాటక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా 6 ప్రత్యేక బస్సుల్లో సుమా రు 250 మంది ఆదివాసీలు హైదరాబాద్‌కు విద్యా, సాంస్కృతిక యాత్రకు బయలు దేరారు.

**రెండు రోజుల పాటు హైద రాబాద్‌లో విజ్ఞాన యాత్ర**

ఈ యాత్రలో భాగంగా ఆది వాసీలు హైదరాబాద్ నగరం లోని చారిత్రక, విద్యా, సాంస్కృతిక ప్రదేశాలను సంద ర్శించనున్నారు. బుధవారం మధ్యాహ్నం వారు తారామతి బారాదరి చేరుకోగా, అక్కడి నుండి రెండు రోజులపాటు పర్యటన కొనసాగుతుంది.

**సందర్శించే ప్రదేశాలు:**

శంషాబాద్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయం, చార్మినార్, గోల్కొం డ కోట, లుంబినీ పార్క్, శిల్పారామం, నగరం లోని మ్యూజియంలు, విద్యా సంస్థలు.

**విజ్ఞానం -- అవగాహన-- ఆత్మవిశ్వాసం లక్ష్యం**

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ, రాష్ట్ర ము ఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో ఆదివాసీల జీవన ప్రమాణా లను



మెరుగుపర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నగర సంస్కృతి, ఆధునిక అభివృద్ధిని ప్రత్యక్షంగా చూపించడం ద్వారా ఆదివాసీలలో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని తెలిపారు. విద్యార్థులు, యువతలో ఉన్నత విద్యపై ఆసక్తి పెంచడం, సమాజంలో మార్పుకు దారితీయ దం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దే శ్యమని పేర్కొన్నారు. ఈ 'ప ర్యాటక ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్' ఆదివాసీ ప్రజల సాంస్కృతిక అవగాహనను పెంపొందించ డమే కాకుండా, విద్యుభి వృద్ధికి దోహదం చేస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్ర మాలను మరింత విస్తరించే దుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈకార్యక్రమానికి ముందు ఉట్నూరు కేబీ కాంప్లె క్స్‌లో మంత్రి జూపల్లికి జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ అఖిల్ మహాజన్‌లు పూల మొక్క లతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో యువరాజు మర్మాట్ పాల్గొ న్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చై ర్మన్ అనిల్ కుమార్ కామ్డే, డీ సీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్, ఆత్రం సుగుణ, ఆత్రం సక్కు, సోయం బాపురావు, ఆదే గజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ కార్యవర్గం

**ఖానాపూర్ ఏప్రిల్ 22( ప్రజా జ్యోతి )** ఖానాపూర్ విశ్వ హిందూ పరిషత్ బజరంగ్దళ్ సమా వేశం స్థానిక పిఆర్టి యు భవన్లో బుధ వారం జరిగింది ఈ సందర్భంగా ఖానా







పూర్ ప్రకండ కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు అధ్యక్షులుగా పిసర చెందుచారి కార్యదర్శిగాంధారి నరేంద్రనాథ్ విహెచ్పి ప్రాంత సహ కార్యదర్శి చింతల వెంకన్నలు బాధ్యతలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో విఎస్పి అధ్యక్ష కార్యదర్శులు జాదవ్ విట్టల్ మూర్తి ప్రభాకర్ శ్రీనివాస్ బజరంగ్దళ్ జిల్లా సంయోజక కాషావెని ప్రణయ్ విశ్వహిందూ పరిషత్ అల్లాడి వెంకటేశ్వర్లు రాకేష్ ఆసమ్ ఉదయ్ తంగళ్ళపల్లి రాజశేఖర్ జోగు లోకేష్ పచ్చపట్ల శివ మల్కిరి సంజయ్ విష్ణుభట్ల రాజు శర్మ తదితరులు పాల్గొన్నారు

## సిరికొండ లో చలివేంద్రం ప్రారంభించడం జరిగింది



**సిరికొండ మండల ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి** సిరికొండ మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ బొడ్డు దత్తాత్రి గారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఎండాకాలం మండల ప్రజల దాహం తీర్చడంలో తనవంతుగా చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేయడంలో భాగంగా ఈరోజు కూడా మంచినీటి చలివేంద్రాన్ని సిరికొండ మండల తహసీల్దార్ తుకారం సార్ గారు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోకల రాజు. కొండాపూర్ సర్పంచ్ పట్టేపు లక్ష్మన్, ఉప సర్పంచ్ బాదు పటేల్, కుంటాగూడ సర్పంచ్, బీంరావ్, జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ షేక్ ఇమామ్, మండల అధ్యక్షులు ఇమామ్, మైనారిటీ చైర్మన్ ఎండీ రంజాన్, షేక్ అలాం, రషీద్ ముదిరాజ్ యువత జిల్లా అధ్యక్షులు కంచం లక్ష్మన్, అబ్బు హుస్సేన పంచాయతీ సెక్రటరీ సూర్యప్రకాష్,మిషన్ భగీరథ రాకేష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## ఆదివాసి టూరిజం ఎక్స్పోజర్ ప్రోగ్రాం ను ప్రారంభించిన ఇ న్చార్జి మంత్రి జూపల్లి

**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 22, (ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలం గోండు గూడెంలో ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్' ను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు జెండా ఊపి ప్రారంభించారు. గోండు గూడ నుంచి 8 బస్సుల్లో హైదరాబాద్ కు 250 మంది ఆది వాసీ లు బయలు దేరారు.మ ధ్యాహ్నం 1 గంటకు హైదరా బాద్ లోని తారామతి బారాదరికి ఆదివాసీ పర్యాటకులు చేరుకోనున్నారు. రెండు రోజుల పాటు హైదరాబాద్‌లోని అంతర్జాతీయ విమానా శ్రయం, చార్మినార్, గోల్కొండ కోట, తారామతి బరాదరి, లుంబి నీ పార్క్, శిల్పారామం వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాలను వీరు సందర్శించనున్నారు.ఈ కార్యక్రమంలో స్థా నిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అ ఖిల్ మహాజన్, ఐటిడీఏ పివో యువరాజు మర్మాట్, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ అనిల్ కు మార్ కామ్డే, ఆదిలాబాద్, కు మ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్ ఆత్రం సుగుణ కాంగ్రెస్ పా ర్టీ నాయకులు ఆత్రం సక్కు, సోయం బాపురావు, ఆడే గ జేందర్, తదితరులు పాల్గొ న్నారు.

## గులాబీ పార్టీ వైపే మొగ్గు చూపుతున్న అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు

**గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే**



**బజార్హత్నూర్ ఏప్రిల్ 22,(ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ మండలం కేంద్రంలోని పిప్రి గ్రామాన్ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దత్తతగా తీసుకున్నారు. బజార్ హత్నూర్ మండలంలో మారుతున్న రాజకీయ సమీకరణాలు రానున్నది ముమ్మాటికీ బీఆర్ఎస్ ప్రభుత్వమేనని తెలుతున్న వైనం. అధికార పార్టీ ఖాళీ అవుతూ ప్రతిపక్ష గులాబీ పార్టీ చేరికలే స్థానిక సంస్థల విజయ ఢంకా అని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బజార్ హత్నూర్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్ల లక్ష్మణ్, గడ్డమేది గణేష్, గొర్ల గంగయ్య, పోటపడే మాధవ్, సాభిర్, మేకల దేవేందర్, గుమ్మిడ్యాల నర్సయ్య, ఆంబోరే దిలిప్‌లతో పాటు తదితరులు బుధవారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల యువజన సంఘం అధ్యక్షులు దుబ్బుల చంద్రశేఖర్, స్థానిక సర్పంచ్ సాయన్న, ఉప సర్పంచ్ కొంగర్ల రాజన్న, నాయకులు చాట్ల వినిల్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశానికి హాజరైన ఏలేటి అశ్విన్ రెడ్డి



**నేరడిగొండ, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):** అదిలాబాద్ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి బుధవారం నేరడిగొండ మండలంలో పర్యటించారు. మండలంలోని లింగట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సాబ్లే కైలాస్ నూతనంగా నిర్మించుకున్న గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కైలాస్ ఆహ్వానం మేరకు విచ్చేసిన అశ్విన్ రెడ్డి, నూతన గృహంలో పూజా కార్యక్రమాల్లో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్తలకు, నాయకులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. పాల్గొన్న ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో అశ్విన్ రెడ్డితో పాటు పలువురు కీలక నేతలు పాల్గొన్నారు: జి.నరేష్ రెడ్డి (కుమారి గ్రామ మాజీ ఉపసర్పంచ్), ఉట్నూర్ రామ్ లక్ష్మణ్ గౌడ్, సాగర్ రెడ్డి, కిషన్ ,మనోజ్ రెడ్డి, సబ్లె సంతోష్ సింగ్ వీరితో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డిసిఒ



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 22 ,( ప్రజాజ్యోతి ).**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను, నూతన జిల్లా కోపరేటివ్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎన్. శ్రీనివాసరావు, కలెక్టరేట్లోని తన చాంబర్లో బుధవారం సాయంత్రం పూల మొక్కను అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిసిఓ కు శుభాకాంక్షలు తెలిపారు. క్రమశిక్షణగా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూ, మంచి పేరు తెచ్చుకోవాలన్నారు.

## కవల పిల్లల ప్రతిభకు ప్రశంస పత్రాలు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22, ( ప్రజాజ్యోతి ).**నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక విస్ డమ్ పాఠశాలలో చదువుతున్న నర్సరీ విద్యార్థినీలైన కౌమిని, కౌముది అనే కవల విద్యార్థినులు ప్రతిభ కనబరిచి ప్రశంస పత్రాలు అందుకున్నారు.వారి విజయంపై తల్లిదండ్రులు ప్రియాంక అనిల్ కుమార్ ఆనందం వ్యక్తం చేశారు.పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మి ప్రశంస పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి హాజరై అభినందనలు తెలిపారు.

## సచివాలయంలో మంత్రులకు వినతి పత్రాన్ని అందజేసిన మండల నాయకులు



**లక్ష్మణ చాంద, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)**వడ్యాల్ గ్రామం నుండి లక్ష్మణ చాంద మండల కేంద్రం వరకు రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ మరియు 30 పడకల ఆసుపత్రి కోసం మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,జూపల్లి కృష్ణారావును కలిసిన కాంగ్రెస్ మండల నాయకులు. బుధవారం రోజున హైదరాబాద్ లోని సచివాలయంలో నిర్మల్ నియోజకవర్గం ఇంచార్జ్ కూచాడి శ్రీహరి రావు ఆధ్వర్యంలో వడ్యాల్, కనకాపూర్, రాచాపూర్ గ్రామాలకు చెందిన సర్పంచులు పసుపుల నరేష్ రాజ్యలక్ష్మి.భూసి ముత్యం. నిర్మల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటెల శ్రీనివాస్, నాయకులు కొంద్ర నరేష్ రెడ్డి, రాజు, అబ్బడి ప్రతాపరెడ్డి, గురాల లింగారెడ్డి కలిసి మండలంలో నెలకొన్న సమస్యలను మంత్రులకు విన్నవించారు.అనంతరం మంత్రులకు వినతి పత్రాన్ని అందజేశారు. మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి మంత్రులు వెంటనే స్పందించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారని నాయకులు తెలిపారు.

# రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందించేందుకు అధికారులు కృషి చేయాలి



జిల్లా కలెక్టర్ రాజర్షి షా




**ఆదిలాబాద్ బ్యూరో,ఏప్రిల్ 22,( ప్రజా జ్యోతి)**రాబోయే ఖరీఫ్ సీజన్‌లో జిల్లా రైతులకు ఎటువంటి ఇ బ్బందులు కలగకుండా, నా ణ్యమైన విత్తనాలు, ఎరు వులను సకాలంలో అందించడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ, టాస్క్‌ఫోర్స్ బృందాలు, విత్తన కంపెనీల ప్రతినిధులు, డీలర్లతో నిర్వహించిన స మీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. రైతును మోసం చేసే ఏ ఒక్క డీలర్‌ను వదిలిపెట్టే ప్రస క్తి లేదని, అనుమతి లేని విత్త నాలను విక్రయించినా, గడువు ముగిసిన ఎరువులను నిల్వ ఉంచినా లైసెన్స్‌లు రద్దు చేయడమే కాకుండా చట్టపర మైన కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను హెచ్చరించారు.జిల్లాలోని విత్తన, ఎరువుల డీలర్లు ప్రతి విక్రయానికి రైతుకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని, దుకాణాల వద్ద స్టాక్ బోర్డులను ప్రదర్శించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే గ్రామాల్లో రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాల లభ్యతపై వ్యవసాయ అధికారులు పక్కా ప్రణా ళికతో ఉండాలని ఆదేశించా రు. ముఖ్యంగా రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖలు స మన్వయంతో తనిఖీలు నిర్వ హించి, సరిహద్దు ప్రాంతాల నుంచి నకిలీ విత్తనాలు జిల్లా లోకి రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే, నకిలీ విత్తనాలను ఎలా గుర్తించాలో రైతులకు అవగాహన కల్పించేలా క్షేత్ర స్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.విత్తన, ఎరువుల కంపెనీల ప్రతినిధులతో మాట్లాడిన కలెక్టర్, డిమాండ్‌కు అనుగుణంగా నిల్వలను అందుబాటులో ఉంచాలని సూచించారు. ధరల నియంత్రణ ను పాటించాలని, కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తే కఠినంగా వ్యవహరి స్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, ఆర్డీఓ జ గదీశ్వర్ రావ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, టా స్క్‌ఫోర్స్ బృంద సభ్యులు, వివిధ కంపెనీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక రంగంలో సరికొత్త ప్రయోగం' రివర్స్ టూరిజం

**'ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్' కు జెండా ఊపి ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు**

**ఆదివాసీలతో కలిసి బస్సులో ప్రయాణించిన మంత్రి జూపల్లి హైదరాబాద్ పయనమైన 250 మంది అడవి బిడ్డలు**

**మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్ చేరుకోనున్న ఆదివాసీ బృందం తారామతి బారదరిలో సాదర స్వాగతం పలకనున్న పర్యాటక శాఖ అధికారులు**

**ఉట్నూరు, ఏప్రిల్ 22:( ప్రజా జ్యోతి)** రాష్ట్ర పర్యాటక రంగ చరిత్ర లో సరికొత్త ఒరవడికినాంది పడింది. కేవలం నగరవాసు లు ప్రకృతిని చూడటానికి పల్లెలకు వెళ్లడమే కాకుండా, అడ వి బిడ్డలు సైతం ఆధునిక అభివృద్ధిని, చారిత్రక వైభవాన్ని కళ్లారా చూడాలన్న సంకల్పంతో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు 'రివర్స్ టూరిజం'కు శ్రీకారం చుట్టారు. ఆదిలాబాద్ జి ల్లా ఉట్నూరు మండలం గోండు గూడెంలో బుధవారంని ర్వహించిన 'ఆదివాసీ టూరి జం ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్'ను మంత్రి జూపల్లి కృష్ణారావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఆదివాసీలకు కొత్త అనుభవా లు ఇవ్వడం, నగర జీవన విధానం పరిచయం చేయడం, ఆత్మవిశ్వాసం పెంచడం, రెండు సంస్కృతుల మధ్య అవ గాహన పెంచడం, సాంస్కృతి క మార్పిడి, అంతిమంగా ఆది వాసీల జీవన ప్రమాణాలు మెరుగుపరచాలనే లక్ష్యంతో ఈ వినూత్న కార్యక్రమానికి రూపకల్పన చేసినట్లు వివ రించారు.

**ఆదివాసీలతో మమేకమైన మంత్రి**

కార్యక్రమాన్ని ప్రారంభించడ మే కాకుండా, మంత్రి జూపల్లి స్వయంగా ఆదివాసీలతో కలిసి బస్సులో ప్రయాణించి అం దరినీ ఆశ్చర్యపరిచారు. ప్రయాణ పొడవునా వారితో ముచ్చటిస్తూ





పర్యటన లక్ష్యాన్ని వివరించారు. "బయటి ప్ర పంచంతో అనుసంధానం కావడం వల్ల పిల్లల్లో ఆత్మవిశ్వా సంపెరుగుతుంది. నగరాల్లోని అభివృద్ధిని చూసి చదువుల పట్ల ఆసక్తి పెంచుకోవాలి. ఉన్నత చదువులు చదివి ప్రయో జకులు కావాలి. అప్పుడే ఆ దివాసీల జీవన ప్రమాణాల్లో మార్పులు వస్తాయి" అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశా రు.

**నగర నాగరికతకు – సంస్కృతికి వారధి**

ఆదివాసీల విశిష్ట సంస్కృతికి, నగర నాగరికతకు మధ్య ఈ కార్యక్రమం ఒక వారధిలా ని లుస్తుందని మంత్రి పేర్కొన్నా రు. 5 ప్రత్యేక బస్సుల్లో బయ లుదేరిన 250 మంది ఆదివా సీలు మధ్యాహ్నం హైదరాబాద్‌లోని తారామతి బారాదరికి చేరుకుంటారు. రెండు రోజుల పాటుసాగే ఈ పర్యటనలో విమానాశ్రయం, చార్మినార్, గోల్కొండ కోట, లుంబినీ పార్క్, శిల్పారామం వంటి ప్రాంతాలను వీరు సందర్శించనున్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మట్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ కామ్డే పాల్గొన్నారు. వీరితో పాటు డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్, ఆత్రం సుగు ణ, కాంగ్రెస్ నాయకులు ఆత్రం సక్కు, సోయం బాపురావు, ఆడే గజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మంచి శాస్త్ర వేత్తలుగా ఎదగాలి




జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాదు అర్బన్, గ్రామీణ కేజీబీవీలలో ఖగోల, అంతరిక్ష ప్రయోగశాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 22, (ప్రజా జ్యోతి)** విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలనీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళ వారం ఆదిలాబాద్ గ్రామీణ మండలంలోని బంగారిగూడ కస్తూ ర్బా గాంధీ బాలికల విద్యాలయంలో యుఎస్ పి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సామాజిక బాధ్యత సిఎస్ఆర్ నిధులతో, తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం, నవార్స్ ఎడ్యుటెక్ సహ కారంతో ఏర్పాటు చేసిన అ త్యాధునిక 'ఖగోళ, అంతరిక్ష ప్రయోగశాలను ఆయన ము ఖ్య అతిథిగా హాజరై ప్రారం భించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఈ అంతరిక్ష ప్రయోగశాల విద్యార్థులలో జిజ్ఞాసను పెంచి, భవి ష్యత్తులో వారు అంతరిక్ష శాస్త్రవేత్తలుగా లేదా స్పేస్ స్టార్ట ప్‌లు ప్రారంభించే స్థాయికి ఎ దిగేలా ప్రోత్సహిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వే సవి సెలవుల అనంతరం వి ద్యార్థులు తిరిగి వచ్చినప్పుడు ఈ ల్యాబ్‌లోని అత్యాధునిక పరికరాలను, ప్రాచీన, ఆధునిక ఖగోళ శాస్త్ర నమూనాలను ఉపయోగించి తమ నైపుణ్యాలను పెంపొందించుకో వాలని సూచించారు. నేర్చు కునే విధానంలో మార్పురా వాలని,




కేవలం సిద్ధాంతాలకే పరిమితం కాకుండా 'యాక్టివి టీ బేస్డ్ లెర్నింగ్' ద్వారా అంశాలు మెదడులో బలంగా ము ద్రించబడతాయని, ఇది జాతీయ విద్యా విధానంలో ఒక ముఖ్య భాగమని వివరించారు. గతంలో బిర్లా ప్లానిటోరియం వంటి చోట్ల మాత్రమే ఇలాంటి సౌకర్యాలు ఉండేవని, ఇప్పుడు పాఠశాల స్థాయిలోనే నవరస్ ఎడ్యుటెక్ వంటి సంస్థల సహకారంతో విద్యా ర్థులకు ప్రయోగాత్మక విద్య అందుబాటులోకి రావడం గొప్ప పరిణామమని కొని యాడారు విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు నవోదయ విద్యా లయంలో 'అటల్ టింకరింగ్ ల్యాబ్' ద్వారా శిక్షణ పొంది, వికలాంగుల కోసం ఒక ప్రత్యే క పరికరాన్ని ఆవిష్కరించిన యువకుడి ఉదాహరణను ప్ర స్తావిస్తూ, విద్యార్థులు ఇన్నో వేటివ్ ఐడియాలతో ముందు కు వస్తే, తెలంగాణ ఇన్నోవేష న్ కౌన్సిల్, 'టీ హబ్' వంటి వే దికల ద్వారా ప్రభుత్వం పూర్తి మద్దతు అందిస్తుందని హామీ ఇచ్చారు. అనంతరం పట్టణ కేజీబీవీలో ఖగోళ, అంతరిక్ష ప్రయోగశాలను, గ్రంథాలయా న్ని కలెక్టర్ ప్రారంభించారు. అంతకుముందు పాఠశాల ప్రాంగణాన్ని అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అవసరమైన మరమ్మతులు, ఇతర మౌలిక సదుపాయాలపై చర్చించారు. ఈ కా ర్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జి జిల్లా





విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, యుఎస్ పి ఇండియా ప్రై.లి. ప్రతినిధి డాక్టర్ మృణాల్ జై వంత్, టిడిఎఫ్ ప్రతినిధులు రాజేశ్వర్ రెడ్డి, వినిల్ రెడ్డి, నవార్స్ ఎడ్యుటెక్ ప్రతినిధులు శశాంక కూన, అరుణ్, తహ సీల్దార్లు శ్రీనివాస్, గోవింద్, సెక్టోరల్ అధికారి ప్రత్యూష, ప్రత్యేక అధికారులు కవిత, దీప్తి, ఇతర అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పా ల్గొన్నారు.

# నకిలీ సిగరెట్ల విక్రయం ప్రయత్నం చేసిన ముగ్గురు అరెస్ట్

**నలుగురిపై నేరడిగొండ పోలీస్ స్టేషన్ లో కేసునమోదు, ఒకరు పరారీ**

**రూ.60,400 విలువైన నకిలీ సిగరెట్లు స్వాధీనం ఒక మోటార్ సైకిల్, మొబైల్ ఫోన్ స్వాధీనం**

**ఇచ్చోడ రూరల్ సీఐ సిహెచ్ రమేష్**




**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 22, (ప్రజా జ్యోతి)** నేరడిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో డూప్లికేట్ సిగరెట్లను అ మాయక ప్రజలకు విక్రయిం చేందుకు ప్రయత్నించిన నలు గురిపై కేసు నమోదు చేసి ముగ్గురు నిందితులను నేరడిగొం డ పోలీసులు అరెస్ట్ చేయడం జరిగిందని, మరొకరు పరారీలో ఉన్నారని ఇచ్చోడ రూరల్ సీఐ సిహెచ్ రమేష్ తెలిపారు.

**ఈ కేసుకు సంబంధించిన వివరాలు**

గత 20.న మధ్యాహ్నం సు మారు 1.50 గంటల సమ యంలో నిజామాబాద్ నుండి నేరడిగొండ వైపు మోటార్ సైకిల్ పై కొందరు వ్యక్తులు డూప్లికేట్ "గోల్డ్ ఫ్లేక్" సిగరెట్లను విక్రయించేందుకు వస్తు న్నారనే విశ్వసనీయ సమాచారం అందగా,దీనిపై స్పందిం చిన నేరడిగొండ పోలీసులు సిబ్బందితో కలిసి జాతీయ రహదారి వద్ద తనిఖీలు నిర్వ హించారు. మధ్యాహ్నం సు మారు 2.30 గంటల సమ యంలో అనుమానిత మోటార్ సైకిల్ అక్కడికి చేరుకోగా, పోలీసులు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచా రణ చేపట్టారు.

**నిందితుల వివరాలు**

ఎ1) మహ్మద్ సమ్దాని, (53 సంవత్సరాలు), బేకరీ సేల్స్ మన్, ఆటోనగర్, నిజామా బాద్,ఎ2) మండుల పవన్ కుమార్, (39 సంవత్సరాలు), మేసన్, ఆర్పపల్లి, నిజామా బాద్. ఎ3) ఇమ్రాన్, నిజా మాబాద్ --- అరెస్ట్,ఎ4) వాసే, కిన్వట్ --- పరారీ లో ఉన్నట్లు వెల్లడించారు.వారి వద్ద ఉన్న బ్యాగ్‌ను పరిశీలించగా గోల్డ్ ఫ్లేక్, ఇతర బ్రాండ్ల సిగరెట్ ప్యాకెట్లు లభించాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న కంపెనీ మేనేజర్ మహ్మద్ అబ్దుల్ అలీమ్ వాటిని పరి శీలించి, ఒకే యుఐడి నంబర్లు ఉండటంతో అవి నకిలీ సిగరె ట్లు అని నిర్ధారిస్తూ సర్టిఫికేట్ జారీ చేశారు.

**స్వాధీనం చేసుకున్న వస్తువులలో**

గోల్డ్ ఫ్లేక్ ప్రీమియం -- 200 పౌచ్‌లు (విలువ రూ.20,8 00/-), గోల్డ్ ఫ్లేక్ లైట్ -- 80 పౌచ్‌లు(విలువరూ.17,760/-), గోల్డ్ ఫ్లేక్ కింగ్స్ -- 80 పౌచ్ లు (విలువ రూ.17,760/-),మార్ల్‌బోరో అడ్వాన్స్ కంపాక్ట్ -- 40 పౌచ్‌లు (విలువ రూ.4, 080/-)మొత్తం విలువ రూ.60,400/-ఉందని వివరించారు. అదనంగా మోటార్ సైకిల్, రియల్‌మీ మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. విచారణ లో నిందితులు ఈ నకిలీ సిగరెట్లను నిజామాబా ద్‌కు చెందిన ఇమ్రాన్ వద్ద నుండి తీసుకున్నట్లు వెల్లడించారు. నిందితులను అరెస్ట్ చేసి, స్వాధీనం చేసిన ఆస్తితో సహా నేరడిగొండ పోలీస్ స్టేష న్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నా రు.ప్రజలు నకిలీ ఉత్పత్తులపై అప్రమత్తంగా ఉండాలని, ఆ రోగ్య సమస్యలు తలెత్తే అవ కాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రజలకు ఎలాంటి అను మానాస్పద కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీస్ అధికారులు తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నేరడిగొండ ఎస్సై ఇమ్రాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే స్పెషల్ డ్రైవ్ అంతా ఉత్తదేనా?






**మంచి ర్యాలరూరల్ ్రపిల్22 (ప్రజాజ్యోతి)** మంచిర్యాల పట్టణంలో ప్రజల ఆరోగ్యాన్ని నేరుగా ప్రభావితం చేసే శానిటేషన్ సమస్యలు తీవ్రంగా పెరుగుతున్నాయి.ఇటీవల శాని టేషన్ సిబ్బంది58 డివిజన్,60డివిజన్ పరిసరాలలో మురికి కాలువలను శుభ్రం చేసి,చెత్తను రహదారులపైనే వదిలివేయడం వల్ల పరిస్థితి మరింత దారుణంగా మారింది.దాదాపు పదిహేను రోజులుగా ఆ చెత్త తొలగించకపోవడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోంది.దుర్వాసన కారణంగా రోజువారీ జీవనం చాలా కష్టంగా మారింది అని స్థానికులు వాపోతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు శ్వాసకోశ సమస్యలు, చర్మ సంబంధిత వ్యాధులు ఎదుర్కొనే ప్రమాదం ఉంది.58 డివిజన్ సమస్యల కార్పొరేటర్ బొట్ల అనిత సమస్యపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత అధికారులు,శానిటేషన్ విభాగం నుంచి ఎలాంటి స్పందన లేదని ప్రజలు పేర్కొంటున్నారు.కాలువలు శుభ్రం చేయడం మాత్రమే కాకుండా, ఆచెత్తను వెంటనే తరలించడం కూడా మున్సిపల్ బాధ్యతలో భాగం. ఈ నిర్లక్ష్యం ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలనీ ప్రజలు కోరుతున్నారు.

# అదనపు ఎస్పీగా పదోన్నతి పొందిన పి మౌనిక ఐపీఎస్

**భుజస్కంందాలపై సింహ తలా టం చిహ్నాన్ని అలంకరించి అభి నందనలు తెలియజేసిన జిల్లా ఎస్పీ**

**ఏఎస్పీ నుండి అదనపు ఎస్పీగా పదోన్నతి**

**పోలీసు ముఖ్య కార్యాలయం అదనపు ఎస్పీ అడ్మిన్‌గా కొన సాగింపు**



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 22, (ప్రజా జ్యోతి)** పోలీసు కార్యాలయం అడ్మిన్ ఏఎస్పి గా ఉన్నటువంటి పి మౌనిక ఐపీఎస్ కి సోమవారం అదనపు ఎస్పీగా పదోన్నతి రాగా, బుధ వారం పోలీసు ముఖ్య కార్యాలయం లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపి ఎస్ ,అదనపు ఎస్పీగా పదోన్నతి పొందిన పి మౌనిక ఐపీఎస్ గారికి పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, భుజస్కందా లపై సింహ తలాటం చిహ్నాన్ని అలంకరించి అభినందనలు తెలియజేశారు. ఇకనుండి పి మౌనిక ఐపీఎస్ పోలీసు ము ఖ్య కార్యాలయం అదనపు ఎస్పీ అడ్మిన్‌గా అదే స్థానంలో కొనసాగ నుంది. జిల్లా పోలీసు సిబ్బంది ప్రత్యేకంగా ప దోన్నతి పొందిన మౌనిక ఐపీ ఎస్ కి అభినందనలు, శుభా కాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఆపరేషన్ బి సురేందర్ రావు, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ పోతారం శ్రీనివాస్, ఆదిలాబాద్ డి ఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, సీసీ కొండరాజు, ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

# ఉద్యాన నర్సరీలో అవకాడో మొక్కలను అభివృద్ధి చేయాలి

**సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు**

**అధికారి యువరాజ్ మర్మాట్**



**ఉట్నూర్,ఏప్రిల్ 22, (ప్రజా జ్యోతి)**సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ- ఉట్నూర్ పరిధిలోని ఉద్యాన నర్సరీలలో అవకాడో మొక్కలను అభివృద్ధి చేయాలని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ అన్నారు. బుధవారం ఉట్నూర్ పరిధిలోని ఉద్యాన నర్సరీని సందర్శించి వివిధ మొక్కల వివరాలు, సంరక్షణ చర్యలను పరిశీలిం చారు. ఈ సందర్భంగా ప్రాజె క్టు అధికారి మాట్లాడుతూ ఉ ద్యాన నర్సరీలలో అవకాడో పంట పై రైతులకు అవగాహన కల్పించి, పంట సాగు చేసేలా ప్రోత్సహించాలని తెలిపారు. వేసవిలో మొక్కలకు నీతి ఎద్ద డి లేకుండా చర్యలు తీ సుకో వాలని, 50 ఎకరాల ఉద్యాన నర్సరీని సుందరంగా ఉద్యాన వనంలో తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.మొక్కల సంరక్షణలో భాగంగా నీటి వనరుల వివరాలను ఉద్యాన అధికారి సందీప్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అ ధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సైడ్ డ్రైనేజీ పనులకు శ్రీకారం




జైపూర్ ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి జైపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో గ్రామాభివృద్ధికి మరో అడుగు పడింది, బుధవారం రోజున 5వ వార్డులో సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ రామగిరి రామన్న ఘనంగా ప్రారంభించారు.గ్రామంలో వర్షాకాలంలో తరచుగా ఎదురయ్యే నీటి నిల్వ సమస్యలను నివారించేందుకు పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించేందుకు ఈ సైడ్ డ్రైనేజీ పనులు మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామగిరి రామన్న మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి కోసం తమ గ్రామపంచాయతీ కట్టుబడి ఉందని తెలిపారు,ప్రతి వార్డులో ప్రజల అవసరాల ను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు,సైడ్ డ్రైనేజీ నిర్మాణంతో వర్షపు నీరు సక్రమంగా పారిపోయి రోడ్లపై నిల్వ ఉండే సమస్యలు తగ్గుతాయని దాంతో ప్రజలకు ఇబ్బందులు తక్కువవుతాయని వివరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రావణి,వార్డ్ మెంబర్లు గంగదారి మల్లేష్,దన్నాడ మహేందర్ రెడ్డి,బొప్ప సంతోష్, రామగిరి రాము తో పాటు గ్రామ పెద్దలు రామగిరి సదవలి రామగిరి లింగయ్య, కొండ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## భూకాలుష్యం తగ్గితేనే భవిష్యత్ భద్రం

**కాన్కూర్‌లో ధరిత్రీ దినోత్సవం కార్యక్రమం**



జైపూర్, ఏప్రిల్ 22: ప్రజా జ్యోతి భూమిపై పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించడం అత్యవసరమని లేకపోతే భవిష్యత్ తరాలకు తీవ్ర ప్రమాదం తప్పదని టీజీఎఫ్‌డీసీ మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్ అన్నారు. ధరిత్రీ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం జైపూర్ మండలంలోని కాన్కూర్ నీలగిరి ప్లాంటేషన్‌లో టీజీఎఫ్‌డీసీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్లాంటేషన్ పరిసరాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ మరియు ఇతర వ్యర్థాలను సిబ్బంది తొలగించారు.పర్యావరణ సమతుల్యత దెబ్బతింటే మానవాళితో పాటు జీవవైవిధ్యం కూడా ప్రమాదంలో పడుతుందని ఆయన హెచ్చరించారు.చెట్లను అధికంగా నాటడం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం కాలుష్యానికి కారణమయ్యే కార్యకలాపాలను నియంత్రించడం ద్వారా భూమిని సంరక్షించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీజీఎఫ్‌డీసీ సిబ్బంది రాజేష్, శంకర్,సాయికిరణ్,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇకనైనా సీఎం రేవంత్ రెడ్డి తన వక్రబుద్ధిని మార్చుకోవాలి

**మాజీ మంత్రి జోగు రామన్న**

**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 22, (ప్రజా జ్యోతి)** గోస్ కమిషన్ పై కోర్టు ఇచ్చిన తీర్పుని స్వాగతిస్తున్నామని, రాష్ట్ర ప్రజల ప్రయోజనార్థం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేయా లని, ఇక నైనా సిఎం రేవంత్ రెడ్డి తన వక్ర బుద్ధి ని మార్చు కోవాలని మాజీ మంత్రి, బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న అన్నారు రాజకీయ కక్ష సాధింపులు విడనాడాలని జోగు రామన్న కోరారు..ఎన్నో కుళ్ళు కుతంత్రాల మధ్య కాలేశ్వరాన్ని కూలేశ్వరు నిగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డికి ఈ తీర్పు చెంపపెట్టు అన్నారు. ప్రజల కోసం పని చేయాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర రాజకీయాలకు తెరలేపుతుందే తప్ప ప్రజా తీర్పు ను గౌరవించలేదన్నారు. బుధ వారం తీర్పు గోస్ కమిషన్ రిపోర్ట్ చెల్లదని తేల్చిచెప్పడం స్వాగతిస్తున్నామన్నారు. ఇకనైనా సీఎం రేవంత్ రెడ్డి బేషర్జాలకు పోకుండా రైతాం గానికి ఇకనైనా సాగునీరు అందించే దిశగా పని చేయాలని డిమాండ్ చేశారు.

## ఉపాధ్యాయులకు షీ టీమ్స్‌పై అవగాహన సదస్సు

**విద్యార్థుల భద్రతలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకంబి ఎస్ఐ హైమ**



**మంచిర్యాల, 22,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**పాఠశాల విద్యార్థుల భద్రత, మహిళల రక్షణలో షీ టీమ్స్ పాత్రతో పాటు సైబర్ నేరాల పట్ల అప్రమత్తతపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్ లో జనగణన శిక్షణలో పాల్గొంటున్న ఉపాధ్యాయు లకు మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమంను నిర్వహించారు.ఈ సందర్భంగా షీ టీమ్ ఎస్ఐ హైమ మాట్లాడుతూ విద్యార్థులు తమ సమస్యలను తల్లిదండ్రుల కంటే ఎక్కువగా ఉపాధ్యాయులతో పంచుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యార్థుల ప్రవర్తనలో మార్పులను గమనించి వారికి ఏదైనా ఇబ్బంది ఎదురైతే వెంటనే షీ టీమ్స్‌కు సమాచారం అందించాలని సూచించారు. వేధింపులకు గురయ్యే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు.వేధింపులకు గురయ్యే మహిళలు, బాలికలకు షీ టీమ్స్ అందించే సహాయం గురించి వివరించారు. చిన్నారులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించడంలో ఉపాధ్యాయులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. సోషల్ మీడియా వినియోగం, ఆన్‌లైన్ వేధింపులు, సైబర్ నేరాల నుంచి విద్యార్థులను ఎలా రక్షించాలో వివరించారు. ఆన్‌లైన్ మోసాలకు గురైనపుడు బాధితులు గోల్డెన్ అవర్‌లోపు సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు.బాలల హక్కులు, పోక్సో చట్టంపై ఉపాధ్యాయులకు కనీస అవగాహన అవసరమని పేర్కొన్నారు. విద్యార్థినులు, మహిళల భద్రత కోసం టి–సేఫ్ యాప్‌ను మొబైల్ లో డౌన్‌లోడ్ చేసుకుని అత్యవసర పరిస్థితుల్లో వినియోగించే విధానాన్ని వివరించారు.పని ప్రదేశాల్లో లేదా బహిరంగ ప్రదేశాల్లో మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే వెంటనే డయల్ 100 లేదా 112కు, అలాగే రామగుండం షీ టీమ్స్ వాట్సాప్ నంబర్ 6303923700కు సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి అధికారి సంపత్ కుమార్, జనగణన శిక్షకులు హరిప్రసాద్, మధుబాబు, మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఇన్‌ఛార్జి ఎస్ఐ హైమ, కానిస్టేబుల్ సతీష్, మహిళా కానిస్టేబుల్ శ్రీలత మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి భీమా చెక్కు అందజేత



**సోనాల మండలం. ఏప్రిల్, 22 (ప్రజాజ్యోతి)** జీవితం ఎప్పుడు ఏ మలుపు తిరుగుతుందో ఎవరూ ఊహించలేరు. కానీ, ముందస్తు జాగ్రత్తతో మన కుటుంబాన్ని ఆర్థికంగా రక్షించుకోవచ్చు. అందుకే “భీమా” అనేది ఖర్చు కాదు, అదొక పెట్టుబడి అనేది నిజం అని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆదిలాబాద్ జోనల్ మేనేజర్ పేర్కొన్నారు. బుధవారం సోనాల మండలంలోని కోట (కే) గ్రామంలో సోనాల బ్రాంచ్ మేనేజర్ మరియు కోట సర్పంచ్ పూజ తో కలిసి ఇటీవల మరణించిన కే. సురేష్ యొక్క రూ. 1000/- భీమా క్లయిము పరిష్కారం కోసం వసు0ధర భాయికి 20 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సమ్మెకు మ ద్దతుగా మాజీ మంత్రి జోగు రామన్న బస్టాండ్ ఎదుట ధర్నా

**ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు బి ఆర్ఎస్ పార్టీ అండగా ఉం టుంది.**



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 22, (ప్రజా జ్యోతి)** గత ఎన్నికల్లో ఆర్టీసీ ఉద్యోగు లకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆర్టీసీ ఉద్యోగులు ఆరోపిస్తూ జే ఏ సీ గా ఏర్పడి సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్టీసీ డిపోలో బస్సులను నిలిపి వేసి, బస్టాండ్ ఎదుట పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ నిరసనకు టీ ఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. మాజీ మంత్రి జోగు రామన్న ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి ధర్నాలో పాల్గొని వారికి అండగా నిలిచారు.ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ, ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ప్రభుత్వం మేని ఫెస్టోలో ఇచ్చిన హామీలలో ఒక్కదాన్ని కూడా అమలు చేయలేదని విమర్శించారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన సజ్జనర్ కమిటీ కూడా కేవలం నామమాత్రంగా పని చేస్తోందన్నారు.ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేస్తా మని చెప్పి, ఉద్యోగులకు రావాల్సిన ఏరియర్స్, పే స్కేల్ సమస్యలు పరిష్కరించ లేదని, యూనియన్ల పునరుద్ధరణ, కారుణ్య నియామకాల ఉద్యోగులను రెగ్యులర్ చేయడం వంటి హామీలను ప్రభుత్వం విస్మరించిందని ఆయ న ఆరోపించారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు వారి పోరా టానికి టీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతుగా ఉంటుందని జోగు రామన్న స్పష్టం చేశారు. అవసరమైతే మరింత తీవ్రంగా ఆందోళనలు చేపట్టి ప్రభుత్వం దిగివచ్చేలా చేస్తామని హెచ్చరించారు.

## భూమి రక్షణపై చైతన్యం అవసరం

**మంచిర్యాలలో ధరిత్రీ దినోత్సవం**



**జైపూర్, ఏప్రిల్ 22: ప్రజా జ్యోతి** పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరిలో బాధ్యతాభావం పెరగాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచించారు. ప్రపంచ ధరిత్రీ దినోత్సవం సందర్భంగా ప్రకృతి మిత్ర సంస్థ ఆధ్వర్యంలో బుధవారం వేంపల్లి ప్రాంతంలోని ఎస్.ఆర్.కె.ఎం నర్సింగ్ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.భూగోళ సంరక్షణ మానవ బాధ్యత అనే అంశంపై జరిగిన సదస్సులో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యత వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రకృతిపై పాటలు పాడగా సందేశాత్మక ప్లకార్డులతో నినాదాలు చేశారు.ప్రకృతి సిద్ధ వస్తువుల ప్రదర్శన ఆకట్టుకుంది.అతిథులకు మట్టి పాత్రలు అందజేశారు.అనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటి వనమహోత్సవం నిర్వహించారు.ప్రకృతి మిత్ర వ్యవస్థాపకుడు గుండేటి యోగేశ్వర్ పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా భూగర్భ జలశాఖ అధికారి వేముల సురేష్ మాట్లాడుతూ భూగర్భ జలాల సంరక్షణకు ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు అవసరమన్నారు.వర్షపు నీటిని నిల్వ చేసుకోవాలని నీటి కాలుష్యాన్ని అరికట్టాలని సూచించారు.యోగేశ్వర్ మాట్లాడుతూ మానవ తప్పిదాల వల్లే పర్యావరణ సమస్యలు తీవ్రం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను మానుకోవాలని,పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వినియోగం పెంచాలని పిలుపునిచ్చారు.అటవీ అభివృద్ధి సంస్థ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. కళాశాల కరస్పాండెంట్ పోటు తిరుపతిరెడ్డి భారతీయ సంస్కృతి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ సిబ్బంది,పర్యావరణ కార్యకర్తలు,కళాశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## బెండర ఉప సర్పంచ్ మొహర్లే రమేష్‌కు గ్రామ ప్రజల ఘన సన్మానం

**గ్రామాభివృద్ధికి చేసిన సేవలను కొనియాడిన ప్రజలు**




**ఆసిఫాబాద్ ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి బెండర:** గ్రామాభివృద్ధికి విశేష కృషి చేసిన ఉప సర్పంచ్ మొహర్లే రమేష్‌కు గ్రామ ప్రజలు, ప్రముఖులు ఘన సన్మానం చేశారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఎంసీ ఛైర్మన్ మొహర్లే నాందేవ్ మాట్లాడుతూ, గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ఉప సర్పంచ్ చూపిన చొరవ ప్రశంసనీయమని అన్నారు. భవిష్యత్తులో కూడా గ్రామాభి వృద్ధికి ఆయన ఇదే విధంగా సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సెండే సోమయ్య, నికురే హనుమంత్, టాక్రే భీంరావ్ తదితర గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో గ్రామస్థులు హాజరై ఉప సర్పంచ్‌కు హృదయపూర్వక అభినందన లు తెలిపారు. గ్రామ ప్రజల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని వారు పేర్కొన్నారు.

# రేర్ ఎర్త్ ఖనిజాల అన్వేషణ వేగవంతం చేయాలి

**ఎలక్ట్రిక్ వాహనాల దిశగా భారత్ ముందుండాలి**

**మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి**




**మంచిర్యాల, 22, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** భారతదేశంలో రేర్ ఎర్త్ ఖనిజాల గుర్తింపు, అన్వేషణ, సమర్థ వినియోగం అత్యవసరమని కార్మిక, ఉపాధి, గనుల మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. అంతర్జాతీయ పరిస్థితుల్లో మిడిల్ ఈస్ట్ ప్రాంతంలో కొనసాగుతున్న యుద్ధ ప్రభావం, హోర్ముజ్ సముద్ర మార్గం వంటి కీలక మార్గాలపై అనిశ్చితి పెరగడంతో భారత్ ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. హైదరాబాద్‌లో ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన "రేర్ ఎర్త్ ఖనిజాలు -- ఎలక్ట్రిక్ వాహనాలు" జాతీయ సదస్సులో ఆయన ప్రసంగించారు. ప్రపంచ వ్యాప్తంగా వేగంగా మారుతున్న సాంకేతిక రంగంలో రేర్ ఎర్త్ ఖనిజాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ఈ విషయంలో భారత్ ఇంకా తగిన స్థాయిలో పరిశోధనలు చేయడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు.భారత్ హోర్ముజ్ మార్గం ద్వారా సుమారు 50 శాతం చమురు, 80 శాతం ఎల్‌పీజీ దిగుమతి చేసుకుంటోందని అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధరలు పెరుగుతున్న నేపథ్యంలో దేశ ఆర్థిక వ్యవస్థపై భారం పెరుగుతుందని తెలిపారు. ఇంధన దిగుమతుల వ్యయం గణనీయంగా పెరిగే అవకాశం ఉందని, ఇది విదేశీ మారక నిల్వలపై ప్రభావం చూపు తుందని హెచ్చరించారు. ప్రస్తుతం దేశం వద్ద ఉన్న విదేశీ మారక నిల్వలు సరిపోతున్నప్పటికీ, ఇటువంటి సంక్షోభ పరిస్థితులు కొనసాగితే అవి తగ్గిపోవచ్చన్నారు. అందుకే కొత్త సాంకేతికతలను స్వీకరించడం అత్యవసర మని, ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెంచడం ద్వారా ఇంధన దిగుమతులపై ఆధారపడటం తగ్గించవచ్చని సూచించారు.ఈ సాంకేతికతల అభివృద్ధికి రేర్ ఎర్త్ ఖనిజాలు అత్యంత కీలకమని, ఈ రంగంలో భారత్ మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రపంచ రేర్ ఎర్త్ అన్వేషణలో భారత్ వాటా కేవలం 1 శాతం మాత్రమేనని, ఆర్థిక వృద్ధిని కొనసాగించాలంటే ఈ అన్వేషణను విస్తరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ రంగంలో చైనా ముందంజ లో ఉందని, గ్లోబల్ ఆధారపడ కను తగ్గించుకోవాలని సూచించారు.యువ ఇంజినీర్లు రేర్ ఎర్త్ ఖనిజాల రంగంలో ముందడుగు వేయాలని, కొత్త ఆవిష్కరణలకు కృషి చేయాలని మంత్రి పిలుపు నిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ఈ దిశగా పూర్తి మద్దతు అందిస్తుందని హామీ ఇచ్చారు.2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. నైపుణ్యాభివృద్ధి కోసం 65 ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చి యువతకు ఆధునిక శిక్షణ అందిస్తున్నా మని చెప్పారు. ఏటీసీల ద్వారా 25 వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తూ, వారికి నెలకు 2 వేల స్టైపెండ్ అందిస్తున్నామని తెలిపారు. రేర్ ఎర్త్ ఖనిజాల అన్వేషణలో పర్యావరణ పరిరక్షణకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలోనే కాకుండా ఇతర దేశాల్లో కూడా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# ఆర్టీసీ కార్మికుల సమ్మెపై పోలీసుల అత్యుత్సాహం సరికాదు

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్**

**మంచిర్యాల, 22, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఆర్టీసీ కార్మికులను వంచించడమే కాకుండా, తమ న్యాయమైన హక్కుల కోసం శాంతియుతంగా పోరాడుతున్న వారిపై పోలీసులను ప్రయోగించి జులుం ప్రదర్శించడం అత్యంత దుర్మార్గమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలవేన శంకర్ ధ్వజమెత్తారు.మంచిర్యాల డిపో వద్ద సమ్మెలో ఉన్న కార్మికులకు సంఘీభావం తెలిపిన ఆయన, పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖాకీలను అడ్డం పెట్టుకొని కార్మిక లోకం గొంతు నొక్కాలని చూడటం పాలకుల అహంకారానికి నిదర్శనమని, పోలీసు యంత్రాంగం అత్యుత్సాహం ప్రదర్శించి లా అండ్ ఆర్డర్ సమస్యలను సృష్టించడం మానుకోవాలని హితవు పలికారు.ఎన్నికల ప్రచార సమయంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని, కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపుతామని ప్రగల్భాలు పలికిన పాలకులు అధికారంలోకి రాగానే ఆ మాటలను తుంగలో తొక్కారని మండిపడ్డారు. కార్మికులు చట్టబద్ధంగా సమ్మె నోటీసు ఇచ్చి శాంతియుత నిరసన తెలుపుతుంటే, వారిపై నిర్బంధకాండను ప్రయోగించడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు.గత ప్రభుత్వం కార్మిక సంఘాల ఉనికిని ప్రశ్నార్థకం చేసి, చర్చల ప్రక్రియను పూర్తిగా అటకెక్కించిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే అప్రజాస్వామిక పద్ధతులను అనుసరించడం శోచనీయమన్నారు. కార్మిక సంఘాలు చట్టబద్ధంగా ఏర్పడినవని, వాటిని విస్మరించి సమస్యలను పరిష్కరించడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. తక్షణమే ఆర్టీసీని ప్రభుత్వం లో విలీనం చేసే ప్రక్రియను ప్రారంభించాలని, పెండింగ్‌లో ఉన్న వేతన సవరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల పట్ల మొండివైఖరిని వీడి, ప్రభుత్వం తక్షణమే చర్చలు జరపాలని, లేనిపక్షంలో ఈ ఉద్యమం ప్రభుత్వ పతనానికి నాంది పలుకుతుందని హెచ్చరించారు. నిర్బంధాలు, అరెస్టులతో పోరాటాలను ఆపలేరని, కార్మికలోకం ఐక్యంగా తన హక్కులను సాధించుకుంటుందని శంకర్ స్పష్టం చేశారు.

# జనగణన కార్యక్రమం జాగ్రత్తగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, 22, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** జనగణన--2027 కార్యక్రమాన్ని అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు ఇండ్ల గణనపై బుధవారం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి మండల తహసీల్దార్ మల్లికార్జున్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనగణనలో భాగంగా చేపట్టే ఇండ్ల గణన కార్యక్రమాన్ని నిబంధనల ప్రకారం కచ్చితంగా నిర్వహించాలని, జిల్లాలో గుర్తించిన ఇండ్ల జాబితా, బ్లాక్ వివరాలను అందజేస్తామని తెలిపారు. మే 11వ తేదీ నుంచి ప్రారంభ మయ్యే ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. పెరుగు తున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని ఉదయం వేళల్లోనే ప్రక్రియ కొనసాగించేలా కార్యాచరణ రూపొందించు కోవాలని సూచించారు. ఇండ్ల గణనకు ముందుగా యజమానులకు సమాచారం అందిస్తే సమయానికి అందుబాటులో ఉంటారని, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ కమిషనర్లతో సమన్వయం చేసుకుని పని చేయాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు సమయపాలన పాటించాలని, ఎన్నికల విధుల్లో పొందిన అనుభవంతో ఎలాంటి పొరపాట్లు లేకుండా బాధ్యతలు నిర్వర్తించాలని సూచించారు. శిక్షణలో ఉన్న సందేహాలను మాస్టర్ ట్రైనర్ల ద్వారా నివృత్తి చేసుకోవాలని, క్షేత్రస్థాయిలో తలెత్తే సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక గ్రూపులు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. శిక్షణకు హాజరుకాని వారు తరువాతి శిక్షణకు తప్పని సరిగా హాజరై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.



భవిష్యత్తు లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఎన్నికల నిర్వహణ వంటి కీలక అంశాలు జనగణనపై ఆధారపడి ఉంటాయని అందువల్ల ఈ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం మండలంలోని కిష్టంపేట డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చెన్నూర్ పట్టణంలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మాణాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. 100 పడకల ఆసుపత్రి ప్రహరీ గోడ నిర్మాణ పనులను పరిశీలించి వేగవంతం చేయాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్మాణంలో ఉన్న అదనపు గదులు, భోజనశాల, వంటశాల పనులను పరిశీలించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ ఎంపీఎస్ఓ ప్రవీణ్ కుమార్, ఫీల్డ్ ట్రైనర్లు సురేందర్, గోపికృష్ణ, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గిగ్ వర్కర్ల సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుంది

## విధి నిర్వహణలో మరణించిన గిగ్ వర్కర్ల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా

### మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి

**మంచిర్యాల, 22, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** గిగ్ వర్కర్ల సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుందని కార్మిక, గనులు, ఉపాధి శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన గిగ్ వర్కర్ల కుటుంబ సభ్యులకు ఆయన ఎక్స్‌గ్రేషియా చెక్కులను అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. గిగ్ వర్కర్లు లోకుర్తి నరేష్, జీ. శ్యామ్ సుందర్, అహ్మద్ బిన్ అబ్దుల్ ఖాదర్ కుటుంబ సభ్యులకు మంత్రి స్వయంగా చెక్కులు అందజేశారు. సెక్రటేరియట్‌లోని తన ఛాంబర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులతో మంత్రి మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం గిగ్ వర్కర్లకు అండగా నిలుస్తూ అసెంబ్లీలో గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ చట్టాన్ని ఆమోదించిందని తెలిపారు. గిగ్ వర్కర్లకు ఇలాంటి రక్షణ, భద్రతా వలయం అత్యంత అవసరమన్నారు. ఏ కార్మికుడికి ఎలాంటి ఇబ్బంది వచ్చినా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. గిగ్ వర్కర్లు అయినా, హమాలీలు అయినా అందరికీ ప్రభుత్వం నుండి తగిన సహాయం, పరిరక్షణ అందాల్సిందేనని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి గిగ్ వర్కర్ల యూనియన్ కీలక పాత్ర పోషించిందని, వారు కార్మిక శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఈ



చర్యలను సాధ్యంచేసారని మంత్రి అభినందించారు. ప్రభుత్వం ఎట్టి పరిస్థితు ల్లోనూ గిగ్ వర్కర్లు, బలహీన వర్గాలను నిర్లక్ష్యం చేయదని, వారి హక్కులు మరియు సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్, కార్మిక శాఖ అదనపు కమిషనర్ ఈ. గంగాధర్, గిగ్ వర్కర్ల యూనియన్ నాయకుడు సలావుద్దీన్ మరియు ఇతరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం అందించడంతో పాటు తమకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారికి, కార్మిక మరియు గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామికి కృతజ్ఞతలు తెలిపారు.

## జీఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దీక్షాపరులకు అన్నదానం

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):** రామకృష్ణపూర్ పట్టణంలో హనుమాన్ మాల ధరించిన దీక్షాపరులకు విజయ గణపతి ఆలయంలో జీఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భిక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ, జీఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు, చెన్నూరు నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు డా. రాజారమేష్ జన్మదినాన్ని



పురస్కరించుకుని హనుమాన్ స్వాములకు అన్నప్రసాదం పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే ఫౌండేషన్ ద్వారా పేదలకు నిరంతరం సహాయ సహకారాలు అందించేందుకు ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్ గౌడ్, జీఎస్ఆర్ వైస్ ప్రెసిడెంట్ అకినపల్లి సురేష్, బీఆర్ఎస్ యువ నాయకులు రామిడి లక్ష్మీకాంత్, కొండా కుమార్, తిరుపతి, పొన్నం హరీష్, మని, శ్రీకాంత్, రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ విలువలను కాపాడటం మనందరి బాధ్యత

**ప్రజాస్వామ్యానికి బలం రాజ్యాంగం: అంబేద్కర్ చూపిన మార్గంలో ముందుకు రావాలి: ఎండి అహ్మద్**



**కొమురం భీం జిల్లా ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ ఏప్రిల్ 22 ఆసిఫాబాద్:** దేశ పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిన భారత రాజ్యాంగాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆసిఫాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి అహ్మద్ అన్నారు. కెరమెరి మండలంలోని గోయగాం గ్రామంలో ఈ నెల 29న నిర్వహించనున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణతో పాటు రాష్ట్రీయ అశోక్ పూలే అంబేద్కర్ ఫెస్టివల్‌కు సంబంధించిన గోడపత్రికలను బుధవారం జిల్లా కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థకు బలం రాజ్యాంగమేనని, దాని విలువలను కాపాడడం ద్వారా సమాజంలో సమానత్వం, న్యాయం సాధ్యమవుతాయని పేర్కొన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ ప్రతి పౌరుడు రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ నెల 29వ తేదీ సాయంత్రం గోయగాం గ్రామంలో నిర్వహించే రాష్ట్రీయ అశోక్ పూలే అంబేద్కర్ ఫెస్టివల్‌ను ప్రజలందరూ కలిసి ఘనంగా విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ అధ్యక్షుడు నగ్రారే తారు, ఉపాధ్యక్షుడు టీ దత్తు, ప్రధాన కార్యదర్శి ఎం శంకర్, కోశాధికారి టి ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రి అక్రమ నిర్మాణానికి పర్మిషన్ స్కెచ్

**మంచిర్యాలరూరల్ ఏప్రిల్22(ప్రజాజ్యోతి)**మంచిర్యాల పట్టణంలో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలు,నిర్వహణల పై ప్రజలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తపరుస్తున్నారు. ముఖ్యంగా "బర్త్ రూట్స్ " పేరుతో నడుస్తున్న ఒక ప్రైవేట్ ఆసుపత్రి ప్రభుత్వ నిబంధనలను పక్కనబెట్టి, రెసిడెన్షియల్ అనుమతులతోనే కమర్షియల్ నిర్మాణం జరిపి ప్రైవేట్ ఆసుపత్రి వైద్యురాలు ప్రాక్టీస్ చేస్తున్నట్టు సమాచారం తెలిసింది.ఇది కేవలం చట్ట ఉల్లంఘన మాత్రమే కాదు ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారే పరిస్థితి.

**--రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ ఆసుపత్రులా?**

పట్టణ ప్రణాళిక నియమాల ప్రకారం,నివాస గృహాలకు ఇచ్చే అనుమతులతో ఆసుపత్రులు నడపడం చట్టవిరుద్ధం.కాని మంచిర్యాలలో కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు రెసిడెన్షియల్ బిల్డింగ్ పర్మిషన్ తీసుకుని,పూర్తిస్థాయి హాస్పిటల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.టౌన్ ప్లానింగ్ అధికారులు ఈ మార్పులను ఎలా అనుమతించారు అనేది పెద్ద ప్రశ్నగా మారింది.

**-- ఫైర్ సేఫ్టీ నిబంధనలు గాల్లో కలిసిపోయాయా?**

ఒక ఆసుపత్రికి అత్యవసర పరిస్థితుల్లో అగ్నిమాపక వాహనాలు చేరే మార్గాలు నలుమూలలు ఉండాలి.కానీ "బర్త్ రూట్స్ "ఆసుపత్రి నిర్మాణానికి మూడు వైపులా ఇతర భవనాలు నిర్మాణం ఉంది ,యాక్సెస్ లేకుండా నిర్మాణాలు జరిగినట్లు తెలుస్తోంది.అగ్నిమాపక శాఖ అధికారులు అనుమతి పత్రం ఎలా జారీ చేసిందనే అనుమానానికి తావిస్తోంది.

**--నో సెట్ బ్యాక్? అంతా మాఇష్టం**

తెలంగాణ మున్సిపాలిటీ చట్టం ప్రకారం భవనం నిర్మాణానికి కనీసం మూడు మీటర్ల సెట్ బ్యాక్ తప్పనిసరి.కానీ ఈ ఆసుపత్రి సెట్ బ్యాక్ కు శతకోపం పెట్టినట్టుగా కనిపిస్తుంది.నాలా నిర్మాణాన్ని సైతం దర్జాగా కబ్జా చేసి ఆసుపత్రి నిర్మించారు.ఇలాంటి లోపాలు అనేకం ఈఆసుపత్రి నిర్మాణంలో ఉన్నట్లు జరిగేనట్టు తెలుస్తుంది.

**--ప్రైవేట్ ఆసుపత్రి నిర్మాణానికి కావాల్సిన అనుమతులు**

మున్సిపాలిటీ నుండి కమర్షియల్ భవన నిర్మాణానికి టౌన్ ప్లానింగ్ నుండి అనుమతి, అగ్నిమాపక శాఖ నుండి ఆసుపత్రి అనుమతికి ఎన్ఓసి,ట్రేడ్ లైసెన్స్,శానిటేషన్ సర్టిఫికెట్,టిఎస్ ఎన్పిడీసీఎల్ నుండి సపరేట్ ఎలక్ట్రిసిటీ కనెక్షన్ పర్మిషన్ ,మున్సిపాలిటీ వాటర్ కనెక్షన్,సేవరేజ్ పర్మిషన్ ,తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అనుమతి,బయో మెడికల్ వేస్ట్ డిస్పోజల్ అనుమతి, బయో మెడికల్ వేస్ట్ ఆథరేజేషన్,లిఫ్ట్ ఇన్స్పెక్టర్ అనుమతి అంతేకాకుండా హెల్త్ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ లైసెన్స్ సర్టిఫికెట్.ప్రైవేట్ ఆసుపత్రి నిర్మాణానికి ఈ అనుమతులన్నీ అవసరం.





**--మున్సిపల్ ట్రేడ్ లైసెన్స్ రుసుము చెల్లింపుకు ఎగనామం**

"బర్త్ రూట్స్" ఆసుపత్రి నిర్వహకులు ట్రేడ్ లైసెన్స్ నుండి మినహాయింపు పొందడానికి మరికొన్ని ఆసుపత్రుల యజమానులతో కలిసి హైకోర్టును ఆశ్రయించి మినహాయింపు పొందినట్లు సమాచారం. ప్రైవేట్ ఆసుపత్రులు ప్రజలకు సేవ చేస్తున్నామని నీతివాక్యాలు వల్లిస్తూ కార్పొరేషన్ ఆదాయానికి గండి కొట్టే విధంగా స్టేతస్కో ఆర్డర్ కోర్ట్ ద్వారా పొందినట్లు తెలిసింది.

**-- శానిటేషన్ సర్టిఫికెట్ కు క్షవరం**

పట్టణాల్లో,గ్రామాల్లో ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రాక్టీస్ చేస్తున్నా వైద్యులు ఆసుపత్రి నిర్వహకులు ప్రదేశాన్ని శుభ్రంగా ఉంచే బాధ్యత వారిపై ఉంటుంది.ఆసుపత్రికి ఒకరోజుకు దాదాపుగా రోగులు వందల సంఖ్యలో వైద్యులను సంప్రదించడానికి వస్తూ వెళ్తుంటారు.అంటే పరిసరాలు శుభ్రంగా ఉంచవలసిన అవసరం బాధ్యత వారిపై ఉంది. నిర్వాహకులు గ్రామాల్లో పంచాయతీ నుండి శానిటేషన్ సర్టిఫికెట్ పొందాల్సి ఉంటుంది.పట్టణంలో మున్సిపాలిటీ నుండి శానిటేషన్ సర్టిఫికెట్ తీసుకోవాల్సి ఉంటుంది.కాని బర్త్ రూట్స్ హాస్పిటల్ శానిటేషన్ సర్టిఫికెట్ పొందలేదని తెలిసింది.తెలంగాణ మున్సిపల్ నిబంధనలు ఉల్లంఘించి అక్రమ నిర్మాణాలు జరిపిన ఈ "బర్త్ రూట్స్ " ఆసుపత్రికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నుండి అనుమతి ఎలా లభించిందనేది కోటి రూపాయల ప్రశ్నగా మిగిలింది .మున్సిపాలిటీ నుండి టౌన్ ప్లానింగ్ అధికారులు,మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్,మున్సిపల్ కమిషనర్ ఈఅక్రమ నిర్మాణ ఆసుపత్రి పై తూతూ మంత్రంగా నోటీసులు జారీ చేయడం వెనుక రహస్యం ఏంటో వేచి చూడాలి.

# ఆర్టీసీ దీక్షా శిబిరానికి ఆసిఫాబాద్ చైర్మన్, వైస్ చైర్మన్ సంఘీభావం

కార్మికుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలి..

సమ్మెకు మద్దతు

**ఆసిఫాబాద్ ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి** ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్ డిమాండ్ చేశారు.బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద ఆర్టీసీ కార్మికులు చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్, కౌన్సిలర్లు చిలువేరు వెంకటేశ్వర్లు, బాలకృష్ణ, సలం బీన్ అహ్మద్, మాజీ ఏఎంసీ, సింగిల్ విండో చైర్మన్ గంధం శ్రీనివాస్, అలీ బీన్ అహ్మద్, బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ నీసార్, దూడల అశోక్ సందర్శించి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా వారు




మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు నిరంతర సేవలు అందిస్తున్న ఆర్టీసీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోవడం దారుణమన్నారు. ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని, కార్మికులు చేపట్టిన సమ్మెకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

## వేసవి క్రీడా శిబిరాలు - 2026కు దరఖాస్తులు ఆహ్వానం

మంచిర్యాల జిల్లా యువజన, క్రీడల అధికారి గుర్రాల హనుమంత్ రెడ్డి



**మంచిర్యాల, 22,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (సాట్గ్), హైదరాబాద్ మరియు జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో వేసవి క్రీడా శిబిరాలు--2026 నిర్వహించనున్నట్లు జిల్లా యువజన మరియు క్రీడల అధికారి గుర్రాల హనుమంత్ రెడ్డి తెలిపారు. మే 1 నుంచి జూన్ 7, 2026 వరకు జిల్లా వ్యాప్తంగా గ్రామీణ స్థాయి, పట్టణ స్థాయి ప్రాంగణాల్లో ఈ శిబిరాలు నిర్వహించబడతాయని వెల్లడించారు. గ్రామీణ ప్రాంగణాల్లో మొత్తం 14 కేంద్రాల్లో నిర్వహించే శిబిరాలకు ఎటువంటి ఫీజు ఉండదని, పూర్తిగా ఉచితంగా శిక్షణ అందించబడుతుందని తెలిపారు. అయితే పట్టణ ప్రాంగణాల్లో నిర్వహించే శిబిరాలకు నిర్ణయించిన ఫీజులు మాత్రమే చెల్లించవలసి ఉంటుందని పేర్కొన్నారు. అభ్యర్థులు వెబ్సైట్లో నమోదు చేసుకుని ఈనెల 24 నుంచి ఆన్లైన్ నమోదు రుసుము చెల్లించవచ్చని సూచించారు.శిబిరాల నిర్వహణకు అర్హత గల సీనియర్ క్రీడాకారులు / జాతీయ స్థాయి కోచ్లు / బి.పి.ఎడ్ / పి.ఇ.డి అర్హత కలిగిన వారు ఈనెల 25 లోపు యూత్ సెంటర్--25, డి.ఓ.ఎన్.ఎస్.ఎల్., కలెక్టర్, నిర్మల్ వద్ద దరఖాస్తు చేసుకోవాలని కోరారు. గ్రామీణ స్థాయి శిబిరాలను నిర్వహించేవారికి 5 వేల గౌరవ వేతనం, పట్టణ స్థాయి శిబిరాలకు రూ.7 వేల 500 గౌరవ వేతనం అందజేయబ డుతుందని తెలిపారు.ఈ శిక్షణ శిబిరాల్లో మొత్తం 35 క్రీడా విభాగాల్లో శిక్షణ అందించబడుతుందని తెలిపారు. క్రీడల వారీగా రుసుములు ఈ విధంగా ఉన్నాయి: అథ్లెటిక్స్-100, ఆర్చరీ--100, బాస్కెట్బాల్-300, బ్యాడ్మింటన్- 500, బాల్ బ్యాడ్మింటన్-100, బాక్సింగ్-100, క్రికెట్-500, క్యారమ్-100, చెస్--200, జిమ్నాస్టిక్స్--100, హ్యాండ్ బాల్--100, జూడో-100, కబడ్డీ-100, కరాటే-100, ఖో-ఖో-100, లాన్ టెన్నిస్-500, స్విమ్మింగ్--600, వాలీబాల్--100, రెజ్లింగ్--100, తైక్వాండో-100, మల్టీ జిమ్-100, సాఫ్ట్బాల్-100, హాకీ-100, టెన్నికోయిట్-100, త్రో బాల్-100, నెట్బాల్--100, కిక్ బాక్సింగ్-100, వుషు-100, రోలర్ స్కేటింగ్-200, ఫుట్బాల్-100, యోగా-100, వెయిట్ లిఫ్టింగ్-100, సెపక్టక్రా-100, షూటింగ్-100 రూపాయలుగా నిర్ణయించబడినట్లు తెలిపారు.శిబిరాల నిర్వహణకు అవసరమైన క్రీడా సామగ్రిని ప్రభుత్వం నిబంధనల మేరకు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ కార్యాలయం నుండి అందజేయబడుతుందని వెల్లడించారు. పూర్తి వివరాల కోసం 9963539234 నంబర్ను సంప్రదించాలని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి గుర్రాల హనుమంత్ రెడ్డి తెలిపారు.

# మానవ తప్పిదాలతోనే భూగోళానికి విఘాతం

**పర్యావరణ మిత్ర అలవాట్లు ప్రకృతి రక్షణకు మెట్లు నేల తల్లిని పచ్చదనంతో నింపాలి**

**ప్రకృతి మిత్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గుండేటి యోగేశ్వర్ "ప్రకృతి మిత్ర" ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ధరిత్రీ దినోత్సవం**


**మంచిర్యాల, 22,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**ప్రపంచ ధరిత్రీ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంచిర్యాల లో ప్రకృతి మిత్ర పర్యావరణ, సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం భూగోళ సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. నగరపాలక సంస్థ పరిధిలోని వేంపల్లి ఎస్.ఆర్.కె.ఎం నర్సింగ్ కళాశాలలో విద్యార్థులకు "భూగోళ సంరక్షణ మానవ బాధ్యత" అనే అంశంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రకృతిపై పాటలు పాడి ఆకట్టుకున్నారు. అతిథులకు మట్టి పాత్రలను అందజేశారు. అలాగే ప్రకృతి సిద్ధ వస్తువుల ప్రదర్శన ఏర్పాటు చేసి సందేశాత్మక ప్లకార్డులతో నినాదాలు చేశారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో వనమహోత్సవం నిర్వహించి గుండేటి యోగేశ్వర్ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా భూగర్భ జల శాఖ అధికారి వేముల సురేష్ మాట్లాడుతూ, భూగర్భ జలాలు, వర్షపు నీటిని సంరక్షించేందుకు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. ప్రభుత్వ వాల్టా చట్టం నిబంధనల మేరకు బోర్‌వెల్స్ ఏర్పాటు చేసి నీటి వనరులను కాపాడాలని, నీటి కాలుష్యాన్ని నివారించాలని అన్నారు. నీటిని పొదుపు చేయడం ద్వారా భావిత రాలకు అందించే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని తెలిపారు.ప్రకృతి మిత్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గుండేటి యోగేశ్వర్ మాట్లాడుతూ, మానవ తప్పిదాల వల్లే భూగోళానికి విఘాతం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నేల, నీరు, గాలి, చెట్లకు హాని కలగకుండా




పర్యావరణ మిత్ర అలవాట్లు అలవరుచు కోవాలని పిలుపునిచ్చారు గ్లోబల్ వార్మింగ్ నివారణకు హానికర వాయువులను నియంత్రించ దం, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వినియోగం పెంచడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను విరమించి బట్ట సంచులు ఉపయోగించడం అవసరమని సూచించారు.తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్ మాట్లాడుతూ పుట్టినరోజులు, ప్రత్యేక సందర్భాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ పోటు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, పండుగల ఆచారాలు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతున్నాయని, మన దేశం ప్రపంచానికి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ హెచ్ఈఓ జి. నాందేవ్, హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపల్ ప్రేమ్ కుమార్, పర్యావరణ ప్రేమికులు మోతే శరత్ చంద్ర, రాజశేఖర్, కుమ్మరి కళాకారులు రాజేంద్రప్రసాద్, సిబ్బంది యుగంధర్, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**మంచిర్యాల పోలీస్ స్టేషన్‌లో బీజేపీ నాయకుల ఫిర్యాదు**







**మంచిర్యాల, 22, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్‌పై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసి, అసభ్య పదజాలంతో కామెంట్లు చేసి ఆయన వ్యక్తిగత పరువుకు భంగం కలిగే విధంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ మంచిర్యాల జిల్లా మీడియా కన్వీనర్ పల్లి రాకేష్ ఆధ్వర్యంలో బుధవారం మంచిర్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ గర్మిల్లా జోన్ అధ్యక్షుడు అమీర్శెట్టి రాజ్‌కుమార్, నస్పూర్ జోన్ అధ్యక్షుడు కుర్రె చక్రవర్తి, రాకేష్ రైన్వా, రెడ్డిమల్ల అశోక్, శీతల్, కావేటి మనీష్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# మద్యపానానికి దూరంగా సావర్ కేడ: కలెక్టర్ హరిత ప్రశంస

**ఐఎస్ఓ సర్టిఫికెట్‌కు అర్హత ఉన్న గ్రామం: కలెక్టర్**

**సావర్ కేడ స్ఫూర్తితో మరిన్ని బడులు రావాలి**

**ప్రభుత్వ బడిలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే**

**ఉపాధ్యాయుల కృషి అభినందనీయం: కలెక్టర్ హరిత**

**అమ్మ ఆదర్శ పాఠశాలలతో బడుల అభివృద్ధి**





**కేరమేరి ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి** కెరమెరి సావర్ కేడ గ్రామ ప్రజలు మద్యపానానికి దూరంగా ఉండడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు.బుధవారం మండలంలోని సావర్ కేడ గ్రామంలో ప్రధానమంత్రి శ్రీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్య పానానికి దూరంగా ఉంటున్న సావర్ కేడ ఐఎస్ఓ సర్టిఫికెట్ పొందడానికి అర్హత ఉన్న గ్రామమని అభివర్ణించారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయడం ద్వారా విద్యార్థుల సామర్థ్యాలు పెరుగుతున్నాయని ప్రశంసించారు.అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ బడులను అభివృద్ధి చేస్తున్నామని, ఉపాధ్యాయులు లక్ష్యంతో పనిచేస్తే సావర్ కేడ స్ఫూర్తితో మరిన్ని పాఠశాలలు తయారవుతాయని తెలిపారు. ప్రాథమిక పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జీ ఆర్ టి సి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి




ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ సమ్మెలో పాల్గొంటున్న మంచిర్యాల డిపో కార్మికులకు సంఘీభావం, మద్దతు



**మంచిర్యాల, 22, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** టీ జీ ఆర్ టి సి కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంచిర్యాల బస్సు డిపోలో సమ్మెలో పాల్గొంటున్న టీజీ ఆర్టీసీ కార్మికులకు ఆయన సంఘీభావం తెలుపుతూ మద్దతు ప్రకటించారు.మంచిర్యాల డిపో వద్ద బుధవారం ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన పలు హామీలను అమలు చేయాలని కోరారు. పీఆర్‌సీ అమలు, ప్రభుత్వంలో విలీనం, కొత్త డ్రైవర్ల, కండక్టర్ల నియామకం వంటి అంశాలు న్యాయమైనవేనని పేర్కొన్నారు. అయితే ఈ హామీలను అమలు చేయకపోవడం వల్లే కార్మికులు సమ్మెకు దిగాల్సి వచ్చిందని విమర్శించారు.అదేవిధంగా ఎలక్ట్రికల్ బస్సులను తీసుకువచ్చి ఆర్టీసీ కార్మికులపై మరింత పనిభారం పెంచారని శ్రీనివాస్ ఆరోపించారు. కొత్త విధానాలు తీసుకురావడంలో కార్మికుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకపోవడం కూడా సరైంది కాదన్నారు.ఆర్టీసీ కార్మికులు ఇతర సంస్థలతో పోలిస్తే తక్కువ వేతనాలతో పనిచేస్తున్నప్పటికీ, వారి సమస్యలను పట్టించుకోకపోవడం అన్యాయమని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను అణగదొక్కిందని, అనేక మంది మనోవేదనతో మరణించారని, కార్మిక సంఘాల ఎన్నికలు కూడా నిర్వహించలేదని ఆరోపించారు. అదే పరిస్థితులు మళ్లీ రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రిని కోరారు.సమస్యలు పరిష్కారం కాకపోతే సమ్మె కొనసాగితే తాము కూడా అన్ని రోజులు మద్దతుగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఫ్‌టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి తూముల శ్రీనివాస్, సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎ. లాల్ కుమార్, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి బ్రహ్మానందం, పి ఓ డబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగ, జిల్లా కార్యదర్శి అరుణ, అరుణోదయ రాష్ట్ర నాయకులు మల్లన్న, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు సురేందర్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో మరో కార్మిక సంఘం ఆవిర్భావం

## ఇప్పటికే అనేక సంఘాల మధ్య కొత్త సమాఖ్య ఎంట్రీ

**మంచిర్యాల, 22, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** 120 సంవత్సరాలకు పైగా సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్సీసీఎల్)లో ఇప్పటికే ఐదు పదులకు పైగా కార్మిక సంఘాలు కొనసాగుతున్నాయి. సింగరేణి బొగ్గు గని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, సింగరేణి పరిరక్షణ కోసం అంటూ ఎన్నో సంఘాలు సింగరేణిలో పుట్టుకు వచ్చాయి. ఇందులో వివిధ రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, బిజెపి, తెలుగుదేశం, జనతాదళ్ తదితర పార్టీలకు అనుబంధ కార్మిక సంఘాలుగా కొన్ని పేర్లతో ఏర్పడి ఇప్పటికీ మనుగడలో కొనసాగుతున్నాయి. అంతేకాదు విప్లవ పార్టీలకు చెందిన కార్మిక సంఘాలు కూడా ఏర్పడ్డాయి. ఇందులో ఐఎన్‌టీయూసీ (కాంగ్రెస్), ఏఐటీయూసీ (సిపిఐ), సీఐటీయూ (సిపిఎం), బీఎంఎస్ (బిజెపి), హెచ్‌ఎంఎస్ (జనతాదళ్) లాంటివి ఉన్నాయి. ఇక టీఆర్ఎస్‌కు అనుబంధంగా ఉన్న తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘంలో అధ్యక్షుడిగా పనిచేసిన సీనియర్ నాయకుడు కెంగర్ల మల్లయ్య కూడా ఓ కొత్త కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు విశ్వసనీయ సమాచారం వెలుగులోకి వచ్చింది. ఈయనకు ఆ పార్టీలో, అలాగే కార్మిక సంఘంలో కాలక్రమంలో తగిన ప్రాధాన్యత లభించకపోవడంతో కొత్త సంఘం వైపు అడుగులు వేస్తున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా, కొత్తగా మరో సంఘం పురుడు పోసుకుంది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సాధనలో కీలక భూమిక పోషించిన నాటి టీఆర్ఎస్, నేటి బీఆర్ఎస్ అనుబంధ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానికి ప్రత్యామ్నాయంగా "తెలంగాణ బొగ్గు గని కార్మిక సమాఖ్య" పేరిట కొత్త సంఘం తాజాగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకుంది. తెలుగులో చిన్న పద మార్పుతో అదే పిలుపు మారుమోగేలా ఈ పేరును ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. అతి త్వరలో ఈ సంఘం తన కార్యాచరణను ప్రకటించేందుకు సిద్ధమవుతోంది. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న సమయంలో దశాబ్దకాలం పాటు ఉద్యమ పార్టీగా కొనసాగిన తెలంగాణ రాష్ట్ర సమితికి అనుబంధంగా 2003 నుంచి ప్రత్యేక రాష్ట్ర సాధనలో టీబీజీకేఎస్ ప్రముఖ పాత్ర పోషించింది. బొగ్గు గని కార్మికుల్లో కొత్త ఉత్తేజాన్ని నింపిన ఈ సంఘం, అప్పటి వరకు ఆధిపత్యం చూపిన వామపక్ష కార్మిక సంఘాలకు గట్టి పోటీ ఇచ్చి గుర్తింపు ఎన్నికల్లో తన ప్రత్యేకతను చాటుకుంది. కార్మిక సంఘ స్థాపనలో వ్యవస్థాపక బాధ్యతలు నిర్వహించి, కార్మికుల జీవితాల్లో మార్పు తీసుకురావాలని కృషి చేసిన నాయకులు తరువాత కాలంలో సంఘ బాధ్యతల నుంచి పక్కకు తప్పుకున్నారు. "తప్పుకున్నారు" అనే కంటే "తప్పించారు" అనడమే సముచితం అన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 2017 లో జరిగిన గుర్తింపు ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తర్వాత కూడా వ్యవస్థాపక నాయకులకు ప్రాధాన్యత తగ్గిపోవడం గమనార్హం. సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో ప్రత్యక్షంగా పోటీ చేసే అర్హత లేని కాంగ్రెస్ అనుబంధ ఐఎన్‌టీయూసీ తన మద్దతును టీబీజీకేఎస్‌కు అందించడంతో, వామపక్ష సంఘాల బలం గణనీయంగా దెబ్బతిన్నది. అనంతరం సంఘంలో అంతర్గత మార్పులు చోటుచేసుకుని, 2019 లో పలువురు కీలక నేతలు రాజీనామాలు చేసి బయటకు వచ్చారు. కొంతకాలం బిజెపి అనుబంధ బీఎంఎస్‌లో కీలక బాధ్యతలు చేపట్టిన ఈ నేతలు, 2021లో తిరిగి తమ పాత వేదికకు చేరుకున్నారు. అయినప్పటికీ ఇటీవల కాలంలో తమ ప్రాధాన్యత తగ్గిపోవడంతో పాటు, సంఘంలో తగిన స్థానం దక్కకపోవడం నేపథ్యంలో కొత్త మార్గం వైపు అడుగులు వేశారు. సింగరేణి వ్యాప్తంగా విస్తృత చర్చలు జరిపిన ఈ నేతలు, క్షేత్రస్థాయిలో మద్దతు కూడగట్టి "తెలంగాణ బొగ్గు గని కార్మిక సమాఖ్య" పేరిట కొత్త సంఘాన్ని ఏర్పాటు చేశారు. వలస నేతల ఆధిపత్యం నుంచి బయటపడి, స్వతంత్ర అజెండాతో కార్మికుల్లోకి వెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. ఏప్రిల్ 17న వరంగల్‌లో ట్రేడ్ యూనియన్స్ చట్టం--1926 కింద ఈ సంఘం రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుని ఈ--2926 నంబర్ పొందింది. వచ్చే నెల మొదటి వారంలో అధికారిక ప్రకటన చేసి తన కార్యకలాపాలను ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. సింగరేణి వ్యాప్తంగా ఈ పరిణామం సంచలనంగా మారగా, ఇప్పటికే అనేక సంఘాలు ఉన్న నేపథ్యంలో కొత్త సమాఖ్య ఎలా ముందుకు సాగుతుందన్నది ఆసక్తికరంగా మారింది. కార్మికుల్లో కొత్త చైతన్యం తీసుకురాగలదా? లేక మరో సంఘంగా మాత్రమే మిగిలిపోతుందా? అన్నది రాబోయే రోజుల్లో తేలనుంది.




# సర్కారు బడిలో కార్పొరేట్ స్థాయిలో గ్రాడ్యుయేషన్ డే

**కాన్వొకేషన్ దుస్తుల్లో చిన్నారులు.. పట్టాలతో సందడి**

**ఆసిఫాబాద్ ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా దహెగం మండలంలోని ఏనే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం 'గ్రాడ్యుయేషన్ డే' వేడుకను ఘనంగా నిర్వహించారు. మండల విద్యాధికారి చెరుకుపల్లి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ఉత్తీర్ణులైన విద్యార్థులకు మెడల్స్, రిజల్ట్ షీట్లు అందజేశారు. కాన్వొకేషన్ దుస్తుల్లో చిన్నారులు పట్టాలు అందుకోవడం అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ బడిలో ఇలాంటి కార్యక్రమం రాష్ట్రంలోనే మొదటిసారి కావచ్చని, ఇది విద్యార్థుల్లో ఉత్సాహం నింపి ప్రభుత్వ విద్యపై నమ్మకాన్ని పెంచుతుందన్నారు.



ప్రధానోపాధ్యాయురాలు అంకం కళ్యాణి, ఉపాధ్యాయుడు కుందేటి కృష్ణమూర్తిని అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ మానేపల్లి పెంటయ్య, ఉప సర్పంచ్ అనాల స్వరూప రాజు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వానాకాలం ఇబ్బందులు తొలగించేందుకే సీసీ రోడ్లు: సర్పంచ్

**సంగమేశ్వర్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం**



**కెరమెరి ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి** కెరమెరి మండలంలోని పార్ద గ్రామ పంచాయతీలోని సంగమేశ్వర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులకు సర్పంచ్ మాడవి చిత్రరేక మంగళవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని, వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను నివారించేందుకు పనులు చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మెస్రం నేతాజీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆత్రం కూసుంబ్ రావు, వార్డు సభ్యులు బిర్జద్, జంగు, మంజుల, లలిత, గ్రామస్తులు మాడవి మహదు, శ్యాంరావు, తుకారాం, సురేష్, సైక్కు, గణేష్, బొజ్జురావు, ఆత్రం రాజు, మాడవి సీతారాం, పంచాయతీ కార్యదర్శి బొజ్జురావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సమ్మె సమయంలో హింసకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**ప్రజా రక్షణ, శాంతి భద్రతకే ప్రాధాన్యం**

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**మంచిర్యాల, 22, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. మంచిర్యాల జోన్, పెద్దపల్లి జోన్ పరిధిలో దాడులు, బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. సమ్మె సమయంలో విధుల్లో చేరేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న ప్రైవేట్ డ్రైవర్లు, కండక్టర్లు మరియు బస్సుల యజమానులను లక్ష్యంగా చేసుకుని కొందరు వ్యక్తులు దాడులు చేయడం, బెదిరింపులకు దిగడం, ఇళ్లపై దౌర్జన్యాలకు పాల్పడడం వంటి ఘటనలను పోలీసులు తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి చర్యలు చట్ట విరుద్ధమని, ఇందులో పాల్గొనే ప్రతి ఒక్కరిపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. ప్రజలు ఎవరూ భయపడకుండా తమ విధులు నిర్వర్తించాలనీ, ఉద్యోగం కోసం వచ్చే వారికి పూర్తి భద్రత కల్పిస్తామని పోలీసులు భరోసా ఇచ్చారు. ఎవరైనా బెదిరింపులు లేదా దాడులకు గురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అత్యవసర సహాయం కోసం రామగుండం పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నంబర్ 87126 56597, లేదా డయల్ 100 ను సంప్రదించాలని తెలిపారు. ప్రజల రక్షణ కోసం పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నారని, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునే వారిని ఏమాత్రం ఉపేక్షించబోమని కమిషనర్ తెలిపారు.

## అంతర్జాతీయ మదర్ ఎర్త్ డే లో భాగంగా కాలుష్య నియంత్రణ కు ప్రాధాన్యత కల్పిస్తూ

**పర్యావరణ పరిరక్షణ పై ప్రజలకు చైతన్యం పెంపొందించడం కోసం విద్యార్థులతో అవగాహన ర్యాలీ కాగజ్నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల**







**ఏప్రిల్ 22, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని కాగజ్నగర్ సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మదర్ ఎర్త్ డే కార్యక్రమా న్ని పురస్కరించుకొని అట్టి సందర్భంలో పర్యావరణ పరి రక్షణ, కాలుష్య నియంత్రణ సైక్లింగ్ వంటి పర్యావరణ హిత జీవన విధానాలను ప్రోత్సహించడమే లక్ష్యం గా విద్యార్థులతో భారీ అవగాహన ర్యాలీ నిర్వ హించారు. ఈ ర్యాలీ స్థానిక సబ్ కలెక్టర్ కార్యా లయం నుండి ప్రారంభమై పట్టణం లోని ముఖ్య విధుల గుండా సాగింది. ఈ ర్యాలీలో విద్యార్థులు చేత పట్టిన ప్లే కార్డులతో క నినాదాలతో హోరెత్తించి ప్రజలను ఆకట్టుకున్నారు."భూమిని కాపాడుదాం" "ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిందా"పచ్చదనం పెంచుదాం అని నినాదాలతో పట్టణంలో చైతన్యాన్ని రేకెత్తించారు.అనంతరం సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల మాట్లాడుతూ..పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం పెంపొందించడం, కాలుష్య నియంత్రణకు ప్రాధాన్యత కల్పించడం, సైక్లింగ్ వంటి పర్యావరణ హిత జీవన విధానాలను ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ ర్యాలీ నిర్వహించా మని అన్నారు. భూమిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రకృతి సమతుల్యత కాపాడే దుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా చెట్ల నాటాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని పేర్కొన్నారు. నీటి సంరక్షణ వంటి చర్యలు చేపట్టాలని అన్నారు. చిన్నచిన్న మార్పులు పెద్ద ఫలితాలకు దారి తీస్తాయని సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల తెలిపారు. ఈ ర్యాలీ ద్వారా ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ పై మరింత అవగాహన పెరిగిందని సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి పర్యావరణ అంబాసిడర్ కటకం మధుకర్, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ అధికారి జాడి దేవాజీ,మండల తహసీల్దార్ మధుకర్, మండల విద్యాశాఖ అధికారి వాసాల ప్రభాకర్, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ లక్ష్మీనరసింహ, అసిస్టెంట్ ప్రొఫెసర్ జనార్ధన్, ఉపాధ్యాయులు మమ్మద్ షాబీర్, సూత్రాల వేణు, శ్యామ్ రావు, త్రివేణి, వైర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. వివిధ పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బాలసదనం నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 22, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** బాలసదనం నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో కొనసాగు తున్న బాలసదనం నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయ తీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 1 కోటి 34 లక్షల మిషన్ వాత్సల్య నిధులతో భవన నిర్మాణం జరుగు తోందని తెలిపారు. పనులను నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేసేలా అధికారులు కట్టు దిట్టంగా పర్యవేక్షించాలని సూచించారు.తదనంతరం మంచి ర్యాల పట్టణంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించి, ఆర్డీఓ శ్రీనివాస్ రావుతో కలిసి దరఖాస్తుల పరిష్కారం పై సమీక్షించారు. భారత జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో చేపడుతున్న జాతీయ రహదారులు 63, 163జి పనులకు సంబంధించిన భూసేకరణ దరఖాస్తుల ను త్వరితగతిన పరిష్క రించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.అనంతరం పాత మంచిర్యాల ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవన్ పనులను పరిశీలించి, అవి కూడా వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను, పరిశీలించి వేగంగా పూర్తి చేయాలి

**సూచించిన జిల్లా పర్య వేక్షణ అధికారి ప్రకాష్ రావు, పిడి హౌసింగ్ భూక్యా క్షత్రియ**



**ఏప్రిల్ 22 సిర్పూర్ (టి)నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలో ప్రభుత్వం కృష్ణాత్మకంగా అమలు పరుస్తున్న నిరుపేదలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపనులకు ను పరిశీలించడానికి జిల్లా పర్యవేక్షణ అధికారి ఎన్ టి ప్రకాష్ రావు, హౌసింగ్ పిడి భూక్యా శత్రియ, డివై ఈఈ హౌసింగ్, నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేయాలని,గృహ ప్రవేశ లకు సిద్ధం చేయాలని, మండలంలో ఇంతవరకు సాంకేతిక సమస్యలు వల్ల ఎల్ 3ఇండ్ల సమస్య పరి ష్కరించామని అన్నారు. మండలంలోని వివిధ జీపీ లలో 25ఇండ్ల సాంకేతిక సమస్యలను పరిష్కరించి వారం రోజులలో బిల్లులు విడుదల చేస్తామని తెలిపారు. వివిధ దశలలో ఉన్న ఇండ్లు నిర్మాణ పనులు పూర్తి చేసుకొన్న ట్లతే బిల్లులు విడతల వారీగా బిల్లులు చెల్లిస్తా మని, అన్నారు.లబ్ధి దారులు ఎలాంటి అపోహ లకు గురికాకుండా వెంటనే ఇండ్లు నిర్మించుకొని సొంతింటికల సకారము చేసుకోవాలని, సూచిం చారు. ఈ అవకాశాన్ని సదావకాశంగా భావించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసుకోని గృహ ప్రవేశాలు చేసుకోవాలని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో పిడి ఎన్టి ప్రకాష్ రావు హౌసింగ్ భూక్యా శత్రియ డివై ఈఈ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: వైస్ చైర్మన్ అహ్మద్

**గోడ పత్రికలను ఆవిష్కరించిన మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్**



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి** రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్ పిలుపునిచ్చారు.కెరమెరి మండలం గోయగాంలో ఈనెల 29న జరిగే అంబేద్కర్ విగ్రహావిష్కరణ, రాష్ట్రీయ అశోక్ పూలే అంబేద్కర్ ఫెస్టివల్ గోడ పత్రికలను బుధవారం జిల్లా కేంద్రంలో ఆయన ఆవిష్కరించారు.డాక్టర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యున్నతమైనదని కొనియాడారు. 29న సాయంత్రం జరిగే ఫెస్టివల్‌ను ప్రజలంతా జయప్రదం చేయాలని కోరారు.కార్యక్రమంలో నిర్వహణ కమిటీ అధ్యక్షుడు నగ్రారే తారు, ఉపాధ్యక్షుడు టీ దత్తు, ప్రధాన కార్యదర్శి ఎం శంకర్, కోశాధికారి టి ఆనంద్ రావు పాల్గొన్నారు.

## లెనిన్ జన్మదిన సందర్భంగా వాంకిడి ప్రభుత్వ ఆసుపత్రిలో

**రెడ్ స్టార్ పార్టీ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ**







**ఏప్రిల్ 22, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతి నిధి ప్రజాజ్యోతి:** కొము రం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలో లెనిన్ జన్మదిన వేడుకలను రెడ్డి స్టార్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోగార్ల తిరుపతి ఆధ్వ ర్యంలో ఏప్రిల్ 22 లెని న్ జన్మది నాన్ని పురస్క రించుకొని అట్టి సందర్భంలో వాంకిడి ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. జిల్లా కార్యదర్శి గోగార్ల తిరుపతిమాట్లాడుతూ..22 ఏప్రిల్ 1969 న సిపిఐ(ఎంఎల్ ) స్థాపించ పడిందని అన్నారు. ఈ రోజును రెడ్ స్టార్ పార్టీ ఆవిర్భవ దినోత్సవంగా పాటిస్తుందని అన్నారు. వాస్తవానికి కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ ) 1920 లో తస్కెంట్ లో మహమ్మద్ షఫీక్ కార్యదర్శిగా స్థాపించబడిందని అన్నారు. బ్రిటిష్ వలస వాదం భారత దోపిడీ దారులకు వ్యతిరేకంగా అనేక వీరోచిత పోరాటాల ఘనమైన చరిత్రను కలిగి ఉందని తెలిపారు.భారత దేశంలోని అమానవీయ కులవ్యవస్థకు,వర్గ నిర్మా ణానికి మధ్య చారిత్రా త్మకశీగా నిర్ధారించాబడిన విడదీ యారని సంబంధాన్ని గుర్తించడంలో విఫల మైనందున కమ్యూనిస్టు లు విప్లవ కార్యాన్ని ముందుకు తీసుకు వెళ్లలేక పోయారని అన్నారు. సిపిఐ నాయకత్వం యొక్క సవరణవాదానికి వ్యతిరేకంగా జరిగిన అంతర్గత పార్టీ పోరాటం ఫలితంగా 1964లో సిపిఎం ఏర్పడినప్పటికీ, అది కూడా సవరణ వాద వైఖరుల నుండి బయట పడలేక పోయిందని అన్నారు.మే 1967 లో జరిగిన నక్సల్బరి తిరుగు బాటు తర్వాత సిపిఎం యొక్క నూతన సవరణ వాదానికి వ్యతిరేకంగా జరిగిన సైద్ధాంతిక రాజకీయ పోరాటమే 22ఏప్రిల్ 1969న సిపిఐ (ఎం ఎల్ )ఏర్పాటుకు కారణమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల హెడ్మాస్టర్ కళ్యాణి ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ డే

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి శ్రీనివాస్**

**కార్పొరేట్ పాఠశాల లకు దీటుగా సరికొత్త చరిత్రకు శ్రీకారం**

**విద్యార్థులు కాన్వకేషన్ డ్రెస్సులు ధరించి చూపరులను ఆకట్టుకున్నారు:**

**మెడల్స్,పట్టాలు,రిజల్ట్ షీట్లను,సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులు:**

**ఏప్రిల్ 22,సిర్పూర్(టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియో జకవర్గంలోని దహెగాం మండల కేంద్ర పరిధిలోని మారుమూల ప్రాంతం ఎనేగూడ గ్రామంలో ఉన్న ఏనే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టింది. సాధారణంగా ఖరీదైన కార్పొరేట్ పాఠశాలలకే దీటుగా 'గ్రాడ్యుయేషన్ డే' వేడుకలను ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ వేడుకలకు మండల విద్యాధికారి చెరుకుపల్లి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఉతీర్ణులైన విద్యా ర్థులందరికీ వారి చేతుల మీదుగా మెడల్స్, రిజల్ట్ షీట్లనుఅందజేశారు.విద్యార్థులందరూ కాన్వొకేషన్ డ్రెస్సులు ధరించి,పట్టాలు అందుకున్నారు. ఈ దృశ్యాలు చూపరులను ఆకట్టుకొని ముగ్ధులను చేసింది.ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి వాతావరణం కల్పించడం పై సర్వత్రా హర్షం వ్యక్త మైంది.ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ.. "ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల స్థాయిలో ఇటువంటి వినూత్న కార్యక్రమం నిర్వ హించడం రాష్ట్రంలోనే మొదటిసారి కావచ్చు అన్నారు.ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపడంతో పాటు,ప్రభుత్వ విద్యా వ్యవస్థ పట్ల ప్రజల్లో నమ్మ కాన్ని పెంచుతాయి" అని భావంవ్యక్తం చేశారు.భవి ష్యత్తులో ఇలాంటి



కార్య క్రమాలు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలను బలుపేతం చేయాలని అన్నారు. ఇదే తరహా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయడా నికి కృషి చేయాలని కోరారు.? పాఠశాలను ప్రగతి పథంలో నడిపిస్తున్న ప్రధాన ఉపాధ్యాయు రాలు అంకం కళ్యాణిని, ఉపాధ్యాయ బృందాన్ని ఎంఈఓ ప్రత్యేకంగా అభినందించారు. కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని రీతిలో ఈఉత్సవాన్ని నిర్వహించి నందుకు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మానేపల్లి పెంటయ్య, ఉప సర్పంచ్ అనాల స్వరూప రాజు, పాలకవర్గ సభ్యు లు పాల్గొన్నారు. తమ గ్రామ పాఠశాలలో అద్భుతమైన వేడుకల పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని చిన్నారులను ప్రోత్సహించారు.

## వరల్డ్ ఎర్త్ డే కార్యక్రమంలో ప్రభుత్వ విప్

**నకిరేకల్ :** నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని హై స్కూల్ నందు " వరల్డ్ ఎర్త్ డే " కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. హై స్కూల్ నుండి మెయిన్ సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని , పర్యావరణం పరిరక్షణ కోసం చెట్లు నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. భవిష్యత్తు తరానికి స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ఇప్పటినుంచి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రజిత - శ్రీనివాస్, విద్యార్థులు అధికారులు మరియు తదితరులు పర్యావరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేల కాలుష్యాన్ని నిర్మూలిద్దాం

## భావితరాలను కాపాడుదాం

రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్

**వనపర్తి :** ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (ఐఊం) లో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (శ్రీఆ) ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు శ్రీమతి చిన్నమ్మ థామస్ మాట్లాడుతూ జాతీయ అటవీ విధా నం ప్రకారం పర్యావరణంలో 33 శాతం అడవులు ఉండాల న్నారు కానీ భారతదేశంలో కేవలం 21.7శాతం అటవీస్తీర్ణం ఉందన్నారు తెలంగాణ రాష్ట్రంలో 24.3శాతం అటవీ విస్తీర్ణం ఉందన్నారు . అటవీస్తీర్ణం తగ్గిపోవడం వల్ల వాతావరణంలో ప్రాణవాయువు శాతం తగ్గిపోతుంది మరియు భూమిపై ఉష్ణోగ్రతలు పెరుగుతాయని దీనివల్ల గ్లోబల్ వార్మింగ్ పెరిగి హిమానినాదాలు కరిగిపోవడం వల్ల సముద్రాలలో నీటి శాతం పెరిగి ప్రళయాలు వచ్చే అవకాశం ఉందని దీనివల్ల మానవాళి మనుగడ ప్రశ్నార్థకమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కనుక ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచడం బాధ్యతగా తీసుకోవాలన్నారు. ప్రపంచ అటవీ విస్తీర్ణంలో భారత్ తొమ్మిదో స్థానంలో ఉందని తెలిపారు. ప్రభుత్వాలు మరియు యువత , విద్యార్థులు ,ప్రజలందరూ మొక్కలు నాటి ప్రపంచ అటవీస్తీర్ణంలో భారత దేశ స్థానాన్ని ఒకటి లేదా రెండు స్థానానికి చేర్చాలని ఈ సందర్భంగా చిన్నమ్మ థామస్ పిలుపునిచ్చారు. వ్యవసాయ రంగంలో అధికంగా ఎరువులు ఉపయోగించడం వల్ల పండిన ఆహార ఉత్పత్తులను తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలతో పాటు పంటల దిగుబడి క్రమంగా తగ్గిపోయి నేల నిస్సారవంతం అవుతుందని మరియు నేల కలుషితం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు, నేలను రక్షించడానికి వ్యవసాయంలో కృత్రిమ రసాయన ఎరువులను ఉపయోగించకుండా సహజమైన సేంద్రియ ఎరువులను ఉపయోగించి ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల నాణ్యమైన పంట దిగుబడితో పాటు నేల ఆరోగ్యం బాగుంటుందని తెలియజేస్తూ రైతులు మరియు యువకులు ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేస్తూ పర్యావరణాన్ని పరిరక్షించాలని ఆకాంక్షించారు.అభివృద్ధి పేరిట అడవులు నరికి గనుల త్రవ్వకాలు చేపట్టడం వల్ల పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందని దీనివల్ల ఋతుపవ నాలలో మార్పులు వచ్చి వర్షాలు తగ్గి కరవులు సంభవిస్తా యని దీనివల్ల వ్యవసాయంపై ప్రభావం పడి పంటలు సరిగ్గా పండగ ఆహార కొరత ఏర్పడి అనేకమంది ప్రజలు ఆకలితో అలమటించే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సఖి వన్ స్టాప్ సెంటర్ వనపర్తి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ శ్రీమతి కె. కవిత మరియు స్పీకర్ ఎం. శ్రీలక్ష్మి ప్రపంచ భూమి దినోత్సవం ప్రాముఖ్యత, పర్యావరణ పరిర క్షణ, చెట్ల పెంపకం మరియు ప్రకృతి వనరుల సంరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సాహిత్య కళా వేదిక నుండి శ్రీ గంధం నాగరాజు కూడా మాట్లాడి పర్యావరణాన్ని కాపాడడంలో యువత పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పర్యావ రణ పరిరక్షణపై అవగాహన కల్పించేలా పోస్టర్ విడుదల చేశారు. ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొం దించి భూమిని రక్షించాలనే సందేశాన్ని అందించారు.

## ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.

**ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు సదన్ మహరాజ్.**

**హుస్నాబాద్ :** రాష్ట్రం వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికుల సమ్మెకు ధర్మసమాజ్ పార్టీ, బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్న సందర్భంలో హుస్నాబాద్ ఆర్టీసీ డిపో వద్ద ఆర్టీసీ ఉద్యోగులు చేపట్టిన సమ్మె దీక్షా శిబిరంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు సదన్ మహారాజ్ పాల్గొని పూర్తి మద్దతును ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం చొరవ తీసుకొని చర్చలు జరిపి పరిష్కరించాలని అన్నారు. ఆర్టీసీ కార్పొరేషన్ ని ప్రభుత్వంలో విలీనం చేయాలని, అందులో పని చేస్తున్న వారందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పెండింగ్లో ఉన్న ఏరియర్స్ విడుదల చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని చేస్తున్న డిమాండ్లు న్యాయ పరమైనవని అదేవిధంగా ధర్మ బద్ధమైనవని, అవేమీ గొంతెమ్మ కోరికలు కావని అన్నారు ప్రజాపాలన అని గొప్పలు చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం ప్రజలకు నిరంతరం సేవ చేస్తున్నటువంటి ఆర్టీసీ కార్మికులకు ఉన్నటువంటి ఇబ్బందుల్ని ఎందుకు పరిష్కరించలేకపోతుందని ప్రశ్నించారు.. త్వరితగతిన ఆర్టీసీ ఉద్యోగులతో చర్చలు చేసి, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి, సమ్మెను విరమింపజేసి ప్రజా రవాణా పునరుద్ధరించి ప్రజల ఇబ్బందులను తొలగించాలని లేనిపక్షంలో ప్రభుత్వం యొక్క వైఫల్యాన్ని క్షేత్రస్థాయిలో ఎండగడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు ఎల్లన్న, ఐలేష్, ప్రవీణ్, భిక్షు, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ప్రీస్కూల్ చిన్నారులకు

## ఏకరూప దుస్తుల పంపిణీ

**పౌష్టికాహారం,పాఠ్యపుస్తకాలను అందజేసిన మంత్రి సీతక్క**

ములుగు : ములుగు జిల్లా మంగపేట గ్రామ పరిధిలోని శాంతినగర్ గుత్తి కోయగుంపులోని అంగన్వాడీ చిన్నారులకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి,సరఫరా,మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి అదనపు జత ఏకరూప దుస్తులను,మూడేళ్లలోపు పిల్లలకు పౌష్టికాహారం 'బాలామృతం', ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌లు, పెన్సిళ్లను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా చిన్నారుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పిల్లలను పనిచేసే ప్రదేశాలకు తీసుకెళ్లవద్దని సూచించారు. గుత్తి కోయ ఆవాసంలోని పిల్లలు సక్రమంగా అంగన్వాడీ కేంద్రానికి హాజరవుతూ ఆటపాటలతో కూడిన ప్రీ-ప్రైమరీ విద్యను అభ్యసించాలని కోరారు అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యమైన పౌష్టికాహారం, ప్రీ-స్కూల్ విద్య ప్రభుత్వం అందిస్తుందని, ప్రతి చిన్నారి శారీరక, మానసిక వికాసానికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే

**రాజాపేట :** రాజపేట మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం 2 లో గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ పార్వతి ముందుగా తల్లుల సమావేశం ఏర్పాటు చేసి తమ అంగన్వాడి కేంద్రం లో ప్లే స్కూల్ ద్వారా పిల్లలకు ఏ విధంగా ఆటపాటల ద్వారా విద్యను అందించటం, వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మంచి పౌష్టికాహారాన్ని అందజేయడం, అలాగే ప్రతి నెల బరువు ఎత్తును సరి చూసుకుంటూ బరువు తక్కువగా ఉన్న పిల్లలకు అదనపు పౌష్టికాహారాన్ని ఇస్తూ తల్లులకు తగిన సలహాలు సూచనలు అందజేస్తూ, గర్భిణీ బాలింతలకు తగిన పౌష్టికాహారాన్ని ఇస్తూ ప్రతి నెల అంగన్వాడీ కేంద్రంలో రెండో శనివారం రోజున ఆరోగ్య సిబ్బందిచే ఆరోగ్య తనిఖీలు చేయిస్తూ సేవలను అందిస్తున్నామని తెలియజేశారు .అలాగే ఈ సంవత్సరం ఐదు సంవత్సరాలు పూర్తి అయిన పిల్లలు ప్లే స్కూల్ విద్యను పూర్తి చేసుకుని వచ్చే సంవత్సరానికి ఒకటో తరగతికి వెళ్తున్న పిల్లల యొక్క ప్రోగ్రెస్ కార్డును తల్లిదండ్రులకు వివరిస్తూ వారికి అందజేశారు. అదేవిధంగా ఈ సేవలన్నీ ఆన్లైన్ లో ఏవిధంగా పొందుపరుస్తున్నామో తల్లులకు వివరించారు. కార్యక్రమంలో తల్లులు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రానికి పంపించిన తర్వాత మా పిల్లలు అన్ని ఆటలలో పాటల్లో చురుగ్గా ఉంటున్నారని అంగన్వాడీ కేంద్రానికి పంపించడం తమకు చాలా సంతోషంగా ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లులుఎర్రగోకుల సంతోష, దుబ్బాసి వెన్నెల, పొలిమేర ప్రభావతి, కొత్త